




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 05 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 219 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తెలంగాణలో బిసి కమిషన్ ఏర్పాటు

- మాజీ ఐఎఎస్ ఛైర్మన్‌గా ఉత్తర్వులు

హైదరాబాద్,నవంబర్4(( (అక్షరంన్యూస్)

:స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర రావును ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌కు ఛైర్మన్‌గా నియమించింది. సెక్రటరీగా ఐఎఫ్ఎస్ అధికారి బి.సైదులును నియమించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసింది. రిజర్వేషన్లపై అధ్యయనం చేసి నెల రోజుల లోపు నివేదిక ఇవ్వాలని

## ఆనాడు సర్పంచ్‌లను మోసి చేసి..

# నేడు వారితో కలసి ధర్నాలు చేయడమా

- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం
- బకాయిలను మార్చిలోగా చెల్లిస్తామని హామీ
- కేంద్రమంత్రులు రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శలు

హైదరాబాద్,నవంబర్4( (అక్షరంన్యూస్)

తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన బకాయిలకు తాము భరోసా అని అన్నారు. అయితే బకాయిలు చెల్లించని వారే ఆందోళనకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడవద్దన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన వారే.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయం అందరికి తెలుసునని చెప్పారు. కాస్తా ఓపిక పట్టాలని ఈ సందర్భంగా సర్పంచులకు మంత్రి పొన్నం సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని రైతులకు మంత్రి స్పష్టం చేశారు. సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండంటూ తెలంగాణలోని సర్పంచులకు ఈ సందర్భంగా మంత్రి



పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లితే.. కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందని మండిపడ్డారు. ఞాష్ట్రంలో వరద నష్టంపై నివేదికను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తమ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. అయితే వరదల వల్ల రూ. 10 వేల కోట్ల నష్టం జరిగితే.. కేంద్రం మాత్రం కేవలం రూ. 4 వందల కోట్లు మాత్రమే సాయం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రం నుంచి మోదీ కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం ప్రయోజనాలు చేకూర్చారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మమ్మల్ని ప్రశ్నించే ముందు గత పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి చేసింది శూన్యమని ఆయన గుర్తు చేశారు.

➢ మిగతా 2వ పేజిలో..



## గత పదేళ్లుగా విద్యారంగం నిర్లక్ష్యం

- గాడిన పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం
- విద్యార్థులతో సిఎం రేవంత్ ఇష్టాగోష్టి

హైదరాబాద్,నవంబర్4 (అక్షరంన్యూస్)

గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకే విప్లవాత్మక నిర్ణయాలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. విద్యార్థులతో సీఎం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. యువజన సంఘాలు బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించేలా చొరవ చూపాలి. స్కూల్స్, కాలేజీల్లో డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గాలి. ఇది యువతపై ఉన్న అతి పెద్ద బాధ్యత. యువతరం

➢ మిగతా 2వ పేజిలో..

## కెనడాలో పరిస్థితులపై కేంద్రం ఆందోళన

- హిందూ దేవాలయంపై దాడి దారుణం
- తీవ్రంగా ఖండించిన విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,నవంబర్4 (అక్షరంన్యూస్)

కెనడాలో ఖలిస్థానీల దాడిపట్ల కేంద్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడి హిందువులు లక్ష్యంగా దాడులు జరగడం దారుణమని పేర్కొంది. కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు.. అక్కడి బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని భక్తులపై దాడులు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయమని, ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థలాలను సంరక్షించాలని మేం కెనడా

➢ మిగతా 2వ పేజిలో..



## ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పండి

- హింసించే పులకేశిలా రేవంత్ ప్రభుత్వం
- రాహుల్ రాకతో కెటిఆర్ బహిరంగం లేఖ

హైదరాబాద్,నవంబర్4 (అక్షరంన్యూస్)

సీఎం రేవంత్ హింసించే రాజు పులకేశిలా తయారైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఇచ్చిన ఒక్క హామీని సైతం నిలబెట్టకోకుండా ప్రజలను మోసం చేశారని.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను హింసించే పులకేసి మాదిరిగా హింసిస్తుంటే.. ఏం తెలియనట్లుగా నటిస్తూ ఢిల్లీలో గప్‌చుప్ అయిపోయారని విమర్శించారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో ఆయనకు కేటీఆర్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. అధికారం కోసం అడ్డగోలు హామిలిచ్చి, సబ్బండ వర్గాలకు చేసిన మోసం, అభివృద్ధి తెలంగాణను అవినీతి తెలంగాణగా మార్చినందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున యావత్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీని కేటీఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లలో ఘనంగా అభివృద్ధి

➢ మిగతా 2వ పేజిలో..

## పోలీసులు అలసత్వం వీడాలి

- మూడేళ్ల చిన్నారిని రేప్ చేస్తే..కులం గురించి మాటలా
- ఇంతవరకు నిందితులను ఎందుకు పట్టుకోలేదు
- క్రిమినల్స్‌ను వెనకేసుకొచ్చేలా ఐపిఎస్‌ల తీరు
- ధైర్యం లేని వారు పోలీసులుగా ఉండతగదు
- పోలీసులు కఠినంగా లేకుంటే క్రిమినల్స్ రెచ్చిపోరా
- నేను హోంమంత్రినైతే పరిస్థితి మరోలా ఉంటుంది
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ సంచనల వ్యాఖ్యలు



2

## నెమ్మదించిన బంగారం ధరలు

**కొనుగోళ్ల మందగించడంతో తగ్గిన రేట్లు**

న్యూఢిల్లీ,నవంబర్4 (అక్షరంన్యూస్)

పండగలు, వివాహాది శుభకార్యాల నేపథ్యంలో ఇటీవల వరుసగా దూసుకెళ్లిన బంగారం,

## నేడు నగరానికి వస్తున్న రాహుల్

- 400 మంది ప్రతినిధులతో ఇంటరాక్షన్
- కులగణనపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్,నవంబర్4 (అక్షరంన్యూస్)

: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హైదరాబాద్ రానున్నారు. బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. దాదాపు 400 మంది వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన



➢ మిగతా 2వ పేజిలో..



## జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం

- ఆదివాసీల సంక్షేమానికి కట్టుడి ఉన్నాం
- లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే
- జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జెడితో జెంఎంఎం పొత్తు
- ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ

➢ మిగతా 2వ పేజిలో..

# ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పండి

➢ మొదటి పేజీ తరువాయి

చెందిన తెలంగాణకు విచ్చేస్తున్న రాహుల్ గాంధీకి.. పచ్చగా ఉన్న తెలంగాణ మీ ఏడాది పాలనలోనే ఏ విధంగా వందేళ్ల విధ్వంసానికి గురైందో మీ రాక సందర్భంగా ఒక్కసారి మీకు గుర్తు చేయదలచుకున్నా నన్నారు. ఎన్నికలకు ముందు తెలంగాణలో ఏ పిల్లాడికి కూడా కష్టమొచ్చిన సరే ఇలా పిలుస్తే అలా వస్తానని చెప్పి.. తీరా గద్దెనెక్కిన తర్వాత మా ప్రజల గొంతును తడిగుడ్డతో కోశారని ధ్వజమెత్తారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు ఇలా ఒక్కరంటే సమాజంలో అన్ని వర్గాలను నయవంచనకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో వచ్చిన మరుసటి రోజు నుంచే మీ నయవంచన స్వరూపం ఎలా ఉంటుందో ప్రజలకు రుచి చూపించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అంటూ ఊదరగొట్టి మూడు వందల రోజులు దాటినా సరే వాటిని అమలు చేయటం చేతకాక చేతులెత్తేశారని ఆరోపించారు. కాంగ్రెస్ కబంధ హస్తల్లో చిక్కుకొని తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు విలవిలలాడుతోందని.. అభయహస్తమని నమ్మబలికి భస్మాసుర హస్తంతో తెలంగాణ ప్రజలను నిండా ముంచారని.. అన్నారు. ఆరు గ్యారంటీలు, అభయ హస్తం అంటూ ఇక్కడి ప్రజలను మోసం చేసేందుకు ముందుగా ఢిల్లీ నుంచి వచ్చి నాంది పలకింది రాహుల్ గాంధీయేనని.. యథా రాజా తథా ప్రజా.. అన్న తరహాలోనే మీ బాటలోనే తెలంగాణ నాయకులు నడుస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలు బాధ్యత నాది అని చెప్పారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటువైపు తొంగి కూడా చూడలేదని విమర్శించారు. మూడు వందల రోజులైనా ఒక పరిమిత ఉచిత బస్ మినహా ఒక్క గ్యారంటీని అమలు చేయలేని అసమర్థత అని.. రైతులకు రుణమాఫీ అని చెప్పి సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూసీ, హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల పొట్ట కొడుతున్నాడు. హైడ్రా, మూసీ పేరు చెబితినే ప్రజలు హడలిపోయే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు గూడు కట్టిస్తామంటూ నమ్మబలికి వాళ్ల గూడును చెదరగొట్టిన గొప్ప పాలన మీ ప్రభుత్వానిది. అశోక్‌నగర్‌లో నిరుద్యోగుల దగ్గరకు వెళ్లేందుకు రాహుల్ గాంధీకి దమ్ముందా ? సవాల్ విసిరారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులు, రక్షణ కల్పిస్తున్న పోలీసులు, మూసీ, హైడ్రా బాధితులను, ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. అసలు తెలంగాణ ప్రజల ముందుకు వచ్చేందుకు రాహుల్ గాంధీకి దమ్ముందా? అని ప్రశ్నించారు.

## ఆనాడు సర్పంచ్‌లను మోసి చేసి..నేడు వారితో కలసి ధర్నాలు చేయడమా

➢ మొదటి పేజీ తరువాయి

గత దశాబ్ద కాలంలో ఏం చేసిందో చెప్పాలంటూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా సవాల్ విసిరారు. అమర వీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని వారిద్దరకు పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కేంద్ర మంత్రులు ఇద్దరిలో తెలంగాణ డీఎన్ఏ ఉంటే ఏమైనా చేసే వారని.. కానీ వారిలో అది లేదంటూ మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు.మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను బిఆర్ఎస్ పార్టీ రెచ్చకొట్టే కార్యక్రమం ముగిశాక.. వారికి న్యాయం చేయడానికి తాము వెళతామన్నారు.

# జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం

- ఆదివాసీల సంక్షేమానికి కట్టుడి ఉన్నాం
- లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే
- జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జెడితో జెఎంఎం పొత్తు
- ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

రాంచీ,నవంబర్4 (అక్షరంన్యూస్)

ఝూర్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ చాయిబసలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝూర్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అనాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఝూర్ఖండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పుడు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.ఝూర్ఖండ్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటుదారులను అడ్డుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝూర్ఖండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం-కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. ఝూర్ఖండ్‌లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచు కుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు.

ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార్ఖండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే సీతా సోరెన్‌ను అవమానించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దేశంలోని మహిళలను కించపరిచిందన్నారు. జేఎంఎం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువతను రిక్రూట్‌మెంట్ మాఫియాకు అప్పగించి.. పేపర్ లీక్‌లతో వారి భవిష్యత్తు నాశనం చేస్తోందని మోదీ మండిపడ్డారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కూడా కాంగ్రెస్ ఆలోచించలేదని.. ఈ పని ఎన్డీయే చేసిందన్నారు.

# పోలీసులు అలసత్వం వీడాలి

కాకినాడ,నవంబర్4(( (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏమాత్రం బాగోలేదని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. లైంగికదాడికి తెగబడే వారికి కఠిన చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై సీఎం చంద్రబాబు, నేను ప్రత్యేక దృష్టిసారించాం. అయినప్పటికీ కొందరు పోలీసులు అలసత్వం వీడటం లేదు. నిజాయితీగా పనిచేయాలని చెబితే మీనమేషాలు లెక్కిస్తున్నారు. మూడేళ్ల చిన్నారిని రేప్ చేసి చంపేస్తే కులం గురించి మాట్లాడుతున్నారు. కొందరు ఐపీఎస్ అధికారులు క్రిమినల్స్‌ను వెనకేసుకుని వచ్చేలా వ్యవహరిస్తున్నారు. నేను హోం శాఖను తీసుకుంటే పరిస్థితి మరోలా ఉంటుంది. ధైర్యం లేనివారు పోలీసులుగా ఉండటం ఎందుకు అని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల జరుగుతున్న ఘటనలకు హోం మంత్రి అనిత బాధ్యత వహించాలని కోరారు. సంబంధిత మంత్రులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. చలనం లేకుండా ఉంటే క్రిమినల్స్ రెచ్చిపోతారని చెప్పుకొచ్చారు. పరిస్థితి ఇలానే ఉంటే తానే హోంమంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి వస్తోందని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులో అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...అత్యాచార నిందితుల్ని పోలీసుల వేగంగా అరెస్టు చేయక పోవడంపై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిఠాపురం పర్యటనలో ఉన్న ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉంబోవన్నారు. అత్యాచార నిందితుల్ని అరెస్టు చేయడానికి కులం ఎందుకు అడ్డం వస్తోందని ఆయన ప్రశ్నించారు. అత్యాచార ఘటనలకు హోంమంత్రి బాధ్యత తీసుకోవాలన్నారు. అదే తాను హోంమంత్రిగా బాధ్యతలు తీసుకుంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు. జిల్లా అధికారులు, ఎస్పీలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారు. తాము ఎవరినీ వెనకేసుకు రావడం లేదని మీరు కూడా వెనుకేసుకురావొద్దని స్పష్టం చేశారు. మాది ప్రతీకార ప్రభుత్వం కాదని .. అలాగని చేతకాని ప్రభుత్వం కాదన్నారు. అక్కడ ఫార్మా పరిశ్రమతో వ్యర్థాలు, పిల్లలపై లైంగికదాడుల గురించి ప్రస్తావించారు. ఫార్మా పరిశ్రమ వ్యర్థాలతో మత్స్య సంపదకు జరుగుతున్న నష్టంపై పరిశీలిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. పిల్లలపై లైంగికదాడులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ లాగా వ్యవహరిస్తే పరిస్థితి అదుపులోకి వస్తుంది. డీజీపీ ఇంటిలెజెన్స్ అధికారులు బయటకు వస్తే ప్రజలు మమ్మల్ని తిడుతున్నారు. క్రిమినల్స్‌ను అరెస్టు చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదు. నాకు డిప్యూటీ సీఎం పదవి, ఎమ్మెల్యే పదవి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. వసతి గృహాల్లో ఉండే అమ్మాయిలను కొందరు అధికారులు ఇబ్బంది పెడుతున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది. ఎంతమంది కూటమి ఎమ్మెల్యేలు అక్కడికి వెళ్లారు. ఇసుకలో ఎంత వస్తుందని కొందరు ఎమ్మెల్యేలు అడుగుతున్నారు తప్ప ఇలాంటి వాటిపై దృష్టిసారించడం లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. 'ఇసుక బ్లాక్ మార్కెట్ జరుగుతుంటే ఎదురు తిరగాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## తెలంగాణలో బిసి కమిషన్ ఏర్పాటు

➢ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని ఇప్పటికే సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇదే అంశంపై ఆదివారం మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, ఉన్నతాధికారులతో జూబ్లీహిల్స్లో÷-ని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమాలోచనలు జరిపారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను సమీక్షించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం బీసీల జనాభా లెక్కలు తీసేందుకు ప్రత్యేక కమిషన్ ఉండాలని హైకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌కు విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల రోజుల్లోగా దీనిపై నివేదిక అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. హైకోర్టు ఆదేశాల మేరకే కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# గత పదేళ్లుగా విద్యారంగం నిర్లక్ష్యం

➢ మొదటి పేజీ తరువాయి

విద్యను నిర్లక్ష్యం చేయొద్దు. గంజాయి, డ్రగ్స్ లాంటివి పెను ప్రమాదకరం. అలాంటి వ్యసనాల బారిన పడొద్దు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి. కొన్ని రాజకీయ పార్టీలు రెచ్చగొట్టే విధంగా చేసే ప్రకటనలు నమ్మొద్దు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమే. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారు. సామాజిక స్పృహతో సమాజానికి సేవచేసే వారు సమాజంలో హీరోలు అవుతారు. పాఠశాలల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటు చేయాలి. ఉన్నత చదువులు చదవాలి.. తెలంగాణ పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# నేడు నగరానికి వస్తున్న రాహుల్

➢ మొదటి పేజీ తరువాయి

ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో వివిధ వర్గాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు రాహుల్ వస్తున్నారు. కులగణన వాస్తవ పరిస్థితులపై మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలతో భేటీ అవుతారు. ట్రాన్స్ జెండర్లు, మహిళలతోనూ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలనే అంశాలపై వారితో చర్చిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు బోయిన్ పల్లి బయల్దేరుతారు. 5.20 గంటలకు అక్కడికి చేరుకొని 5.30 గంటల నుంచి 6.30 వరకు ష్ట్రంలో అమలు చేయనున్న కుల గణనపై వివిధ వర్గాల, వివిధ రంగాల వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీ బయల్దేరి వెళ్తారు.

## కెనడాలో పరిస్థితులపై కేంద్రం ఆందోళన

➢ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడాలో మా దేశీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరని జైస్వాల్ అన్నారు.బ్రాంప్టన్‌లోని ఆలయ కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్థానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఈనేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని పేర్కొన్నారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్ర ఆర్య స్పందిస్తూ కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రవాదం పెరిగిపోయిందో ఈ ఘటన చెబుతోందన్నారు. కెనడా హిందువులు ముందుకొచ్చి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయం వెలుపల నిర్వహిస్తోన్న కాన్సులర్ క్యాంప్‌పై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేయడం తీవ్ర నిరాశపరిచిందని ఒట్టావాలోని ఇండియన్ హై కమిషన్ వ్యాఖ్యానించింది. గత కొన్ని నెలలుగా కెనడాలోని ఆలయాలపై వరుసగా దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. అక్కడి ఆలయ గోడలపై భారత వ్యతిరేక నినాదాలను రాసిన ఘటనలు చోటుచేసుకున్నాయి.

# నెమ్మదించిన బంగారం ధరలు

➢ మొదటి పేజీ తరువాయి

వెండి ధరలు కాస్త నెమ్మదించాయి. ధరలు విపరీతంగా పెరగడంతో కొనుగోళ్లు మందగించాయి. ఈ క్రమంలో సోమవారం కాస్త ధరలు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర రూ.1300 మేర తగ్గి రూ.81,100కు చేరినట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర గురువారం గరిష్ఠంగా రూ.82,400 మేర పలికిన సంగతి తెలిసిందే. ఇటీవల కాలం లక్ష రూపాయల మార్కు దాటిన కిలో వెండి ధర సైతం దిగొచ్చింది. గురువారం రూ.99,500 పలకగా.. దిల్లీలో సోమవారం దీని ధర రూ.4600 తగ్గి రూ.94,900కు చేరింది. బంగారం వర్తకులు, రిటైలర్ల నుంచి ఆశించిన మేర డిమాండ్ లేకపోవడంతో బంగారం, వెండి ధరల తగ్గుముఖం పట్టడానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ఔన్సు 2740 డాలర్ల వద్ద కొసాగుతుండగా.. వెండి ఔన్సు 32.80 డాలర్లుగా ఉంది. నవంబర్ 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు, 7న ఫెడరల్ రిజర్వ్ 7న వడ్డీ రేట్ల ప్రకటన వంటి ప్రధాన ఈవెంట్లు ఈ వారంలో ఉన్నాయి. మరో వైపు ఫెడ్ ఈ వారంలో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ తగ్గించొచ్చని భావిస్తున్నారు. ఈ రెండు అంశాలు ఈ వారం బంగారం ధరలను దిశా నిర్దేశర చేయొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. చైనా కూడా ఈ వారంలో ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించే అవకాశం ఉండడంతో ఇది కూడా అంతర్జాతీయంగా బంగారం ధరలను ప్రభావితం చేయొచ్చని భావిస్తున్నారు. మొత్తంగా ధరలు తగ్గినా...ఇప్పటి వరకు పెరిగిన రేట్లతో పోలిస్తే మాత్రం ఈ తగ్గుదల అంతంత మాత్రంగానే చూడాలి.

## బిసి కమీషన్ నిర్వహించనున్న బహిరంగ విచారణ వాయిదా... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం /తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

నేడు (మంగళవారం) ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి తెలంగాణ బిసి కమీషన్ నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాల బహిరంగ విచారణ అనివార్య పరిస్థితుల కారణంగా ప్రభుత్వం వాయిదా వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అట్టి విషయాన్ని తెలుపబడునని, ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా యాదవ సంఘం నిర్మాణంలో గోవిందరావు సేవలు మరువలేనివి ...



చంద్రకాని గోవిందరావు దశదినకర్మ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

1992 -93లో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో, జిల్లా యాదవుల ఐక్యత కోసం యాదవ సంఘం అభివృద్ధి కోసం చంద్రకాని గోవిందరావు చేసిన కృషి మరువలేనిదని ఉందని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ అన్నారు.

ఇటీవల అనారోగ్యంతో మరణించిన చంద్రకాని గోవిందరావు స్వగృహం నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో అఖిల భారత మహాసభ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, గోవిందరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారు ఉద్యోగం ఉన్నప్పటికీ, పదవీ విరమణ అయిన తర్వాత కూడా యాదవుల అభ్యున్నతి కోసం ఆలోచించేవాడని, నాటి యాదవ సంఘం పెద్దలు బోళ్ల వెంకటేశ్వరరావు, అమరబోయిన సైదయ్య, మీగడ కన్నయ్య, నాటి మంత్రివర్యులు సంగెం రెడ్డి సత్యనారాయణ, చిత్తారు శ్రీహరి , మరియు దుబాకుల శ్రీనివాస్ లాంటి పెద్దల సహకారంతో గోవిందరావు తో పాటు నేను కూడా ఆ రోజు లలో జిల్లా అంతట పర్యటించి, గొర్రెల సంఘాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని మల్లి బాబు యాదవ్ గుర్తు చేసుకున్నారు. ఆనాడు ఎలాంటి స్వార్థం లేకుండా పనిచేశారని, కృషి ఫలితమే ఈనాటి యాదవ సంఘం అభివృద్ధి అని తెలిపారు. యాదవ సంఘం పెద్దలమని చెప్పుకుని తిరిగే ఈనాటి నాయకులు ఆ రోజులలో కంటికి కూడా కనిపించలేదని, అలాంటి వ్యక్తి చనిపోవడం నాకు వ్యక్తిగత%శీ% గా తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్, మల్లెబోయిన శ్రీనివాస్,మేకల లక్ష్మీనారాయణ, చంద్రకాంత్ గట్టయ్య బుర్ర వెంకన్న కనక బండి కనకరాజు, కనక బండి రమేష్ మేకల మల్లికార్జునరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే.... యజమాని పై కేసును నమోదు

### స్థానిక హెూటల్స్,లాడ్జీలు,సూపర్ మార్కెట్లను తనిఖీ చేసిన న్యాయమూర్తి: జి.భానుమతి




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.04/ అక్షరం లీగల్ న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన" ప్రచార కార్యక్రమంలో భాగంగ సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి స్థానిక కొత్తగూడెం లోని సూపర్ బజార్ ఏరియాలో ఉన్న స్థానిక హెూటల్స్, లాడ్జి, సూపర్ మార్కెట్లలో ఆకస్మిక తనికి నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీల్లో కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ షర్ఫుద్దీన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది మెందు రాజమల్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 04: మండలంలోని భాంజీపేట-నిడిగొండ ఆర్ అండ్ బి రహదారిపై కాల్వలపల్లి సమిపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భాంజీపేట గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసు కొంది స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. బాంజీపేట గ్రామానికి చెందిన రచ్చ శ్రీహరి (57) మోటారు సైకిల్ పై జనగామకు వెళ్తుండగా మోటారు సైకిల్, శ్రీమన్నాయణపురం గ్రామం నుండి భాంజీపేటకు పత్తి ఏరివేత కోసం కూలీలను తీసుకెళ్తున్న బోలేరో వాహనం ఎదురెదురుగా ఢీ-కున్నాయి. ఘటనలో మోటారు సైకిల్ పై వెళ్తున్న రచ్చ శ్రీహరి తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు రచ్చ వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోలేరో వాహనం డ్రైవర్ కొలుపుల రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి నరేష్ తెలిపారు

## మాజీ మంత్రి హరీష్ రావు మాజీ సర్పంచుల పై కపట ప్రేమ వలక బోస్తున్నారని తీవ్రంగా విమర్శించిన.. పెద్దమనగల మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికిపల్లి శ్రీను



ఖమ్మం/ వైరా నవంబర్ 4 (అక్షరంన్యూస్)

కొణిజర్ల మండలం లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు మాజీ సర్పంచులపై కపట ప్రేమ వలక బోస్తున్నారని తీవ్రంగా విమర్శించిన పెద్దమనగల మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికిపల్లి శ్రీను ఈరోజు దీనస్థితిలో ఉండటానికి కారణం ఒక్కొక్కళ్ళు అప్పులు పాలై ఆత్మహత్య చేసుకోనడని కారణం మి మామ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాదా అని చెప్పి ప్రశ్నించారు.

గత ప్రభుత్వం రెండు సంవత్సరాల పాటు పంచాయతీ అకౌంట్లో పైసలు వేయకపోగా ప్రతి గ్రామంలో ట్రాక్టర్ పారిశుధ్య కార్మికులు ప్రతి ఒక్క పని సర్పంచులు చేత చేపించి ఆనాడు మీరు పైసలు ఇవ్వటంతోనే ఈనాడు సర్పంచులు ఆర్థికంగా నష్టపోవడం జరిగింది. దీనికి బాధ్యులు మీ బీఆర్ఎస్ ప్రభుత్వం మీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ .మీరు ఈరోజు మాజీ సర్పంచ్లను అడ్డం పెట్టుకొని కపట ప్రేమను వలకబోస్తూ రాజకీయం చేయడం అనేది చాలా హాస్యాస్పదం అని మీరు అధికారం లో వున్నపు నిధులు ఎందుకు విడదల చేయలేదు రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చి ఆ రోజు గుర్తుకు రానీ సర్పంచులు ఈరోజు గుర్తొచ్చారనీ మీరు అన్ని కపట నాటకాలు అడుగుతున్నారని విమర్శించారు.

## సీఐటీయూ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో హమాలీ కార్మికుడు కి ఆర్థిక సహాయం...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

సీఐటీయూ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ఆటో ప్రమాదంలో గాయపడ్డ దాసరి ఐలయ్య కు 10 వేలు ఆర్థిక సహాయం అందించారు.

ఈ సందర్భంగా బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ హమాలీ యూనియన్ గౌరవ అధ్యక్షులు (సిఐటియు) వై విక్రమ్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ హమాలీలు మరింత ఐక్యంగా వుండి పేద కార్మికులకు ఆర్థిక సహకారం అందించడం అభినందించదగ్గ విషయం అని తెలిపారు. మార్కెట్ లో ఏ హమాలీ కు ఇబ్బంది వచ్చినా అన్నీ రకాలుగా సహకారం ఇవ్వడం కార్మికుల ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు. ప్రభుత్వం నుంచి కార్మికులకు అందవలసిన ఇతర బెనిఫిట్స్ కూడా సిఐటియూ ఆధ్వర్యంలో అధికారులతో మాట్లాడి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గొడుగు సైదులు, సీతయ్య నాయకులు అరిగ బీరప్ప, ఆకుల వెంకటేశ్వర్లు, బడిసే రామకృష్ణ, శనిగారపు శ్రీను, బడిక నరసింహారావు పాల్గొన్నారు.

## నేనున్నానని... మీకేం కాదని....



సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా..

రూ.లక్ష ఆర్థికసాయం..

భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం : కాంగ్రెస్ పార్టీని... తనను నమ్ముకుని రాజకీయాల్లో చురుగ్గా పనిచేసిన కార్యకర్త చింతల సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. రూ. లక్షను ఆర్థికసాయంగా అందించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సుజాత కుటుంబాన్ని ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆమె పిల్లల భవిష్యత్తు తాము చూసుకుంటామని వారిరువురు హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ జగన్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## అర్హతకు మించి వైద్యం చేస్తున్న మమత క్లినిక్ "సీజ్"

### మమత క్లినిక్ ను సీజ్ చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.04/ అక్షరం న్యూస్‌బీ అర్హతకు మించి వైద్యం చేస్తున్న మమత అర్ష మొలల క్లినిక్ నిర్వహకుడిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ కు అందిన ఫిర్యాదు మేరకు డిఎం.హెచ్ ఓ ఆదేశాలతో పి.ఓ డా మధువరన్ మరియు డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్ , డాక్టర్ సుందర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని 30వ వార్డు మధురబస్తి లోని మమత అర్ష మొలల క్లినిక్ ను అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సదరు నిర్వాహకుడు ఎటువంటి అనుమతులు లేకుండా మమత క్లినిక్ నీ నిర్వహిస్తూ... అధిక మోతాదులో స్టెరాయిడ్స్ ను వాడుతూ.. పైల్స్ సమస్యతో బాధపడుతున్న వారి శస్త్ర చికిత్సకు అవసరమైన అన్ని రకాల పని ముట్లు ఉండడం గమనించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మమత క్లినిక్ ను సీజ్ చేసి, సదరు నిర్వాహకుడి పై క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా బోర్డులు ఏర్పాటు చేసినా, అర్హతకు మించి చికిత్సలు చేసినా చట్ట విరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలి



జిఓ నెం.3 ని చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీ తీర్మానం చేయాలి

జూలూరుపాడులో సేవాలాల్ సేన కార్యాలయాన్ని ప్రారంభించిన వ్యవస్థాపక అధ్యక్షులు: ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.04/ అక్షరం న్యూస్‌బీ గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని, జిఓ.ఎన్. 3 ని చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీ తీర్మానం చేయాలని సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,టిఎస్టిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. సేవాలాల్ సేన జూలూరుపాడు మండల కార్యాలయం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల నుండి జరిగే రగ్ జోళ్ యాత్రకు తండా నుండి భారీ ఎత్తున తండా ప్రజలు టేకులపల్లి మండలంలో ఉన్న సేవాఘడ్ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ టెంపుల్ నుండి ప్రారంభం అవుతున్నదని, చుట్టుపక్క తండాల నుండి గిరిజన లంబాడి బిడ్డలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ యాత్రలో అనేక సమస్యలపై ఆయా జిల్లాలలో ఉన్న మేధావి వర్గాలతో చర్చ జరపడం జరుగుతుందని అన్నారు. ఈ రగ్ జోళ్ యాత్ర తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఈ యాత్ర 9 జిల్లాలలో మొదటి విడతగా జరుగుతుందని, తొమ్మిది జిల్లాల తండాలలో ఉన్న మన లంబాడి జాతి బిడ్డలు ఈ యాత్రను జయప్రదం చేయవలసిందిగా కోరారు. అనంతరం సేవాలాల్ సేన జిల్లా నాయకులను అనుబంధ కమిటీ నాయకులను మండల కమిటీ నాయకులను పదవులు ఇవ్వడం జరిగిందని, వాటితో పాటు నియామక పత్రాలను ఇవ్వడం జరిగిందని, నూతనంగా కొంత మంది ని జిల్లా, మండల శాఖలలో సేవాలాల్ సేన జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ నాయక్ సేవాలాల్ సేన మండల ప్రధాన కార్యదర్శిగా ధరావత్ బాలాజీ నాయక్ ,ఉపాధ్యక్షులుగా భూక్య మోహన్ నాయక్, యువసేన మండల అధ్యక్షులు లకావత్ వీరన్న నాయక్, ధర్మ జాగరణ సేన మండల అధ్యక్షులుగా వాంకుడోత్ బాలు నాయక్, మండల ప్రధాన కార్యదర్శిగా ధరమ్ సోత్ లచ్చు నాయక్ ,మహిళ మండల అధ్యక్షురాలుగా భరోత్ సక్కుబాయి, ప్రధాన కార్యదర్శిగా భుక్య శారద , రైతు సేన మండల అధ్యక్షులుగా శ్రీనివాస్ నాయక్ ను నియమించడం జరిగిందని, సేవాలాల్ ధర్మజాగరణ సేన జిల్లా ఉప అధ్యక్షులుగా బానోతు చందు నాయక్,ను నియమించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ చౌహాన్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ ,జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాటిబండ్ల కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం కార్పొరేషన్ బ్యాంక్ కాలనీకి చెందిన ప్రముఖ డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్ మాతృమూర్తి పాటిబండ్ల రాణి ప్రమీల ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి చేరుకుని రాణి ప్రమీల చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని, సుదర్శన్, రత్నాకర్ మరియు ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, పాటిబండ్ల ప్రసాద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ ఇన్స్టిట్యుట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో స్పెషల్ క్యాంప్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్ : మహాత్మా గాంధీ ఇక్రిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ సహాకారంతో స్పెషల్ క్యాంప్ ను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్ వారం రోజుల పాటు కొనసాగుతూ ఉందని ఎన్ఎస్- ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.బాల్ రెడ్డి వివరించారు. ఈ స్పెషల్ క్యాంప్ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి చంద్రమోహన్ రెడ్డి 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విధ్యార్థులతో వారం రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో రోజుకు ఒక విషయం ద్వారా సామాజిక అంశం ద్వారా మీరు ఎంతో నెర్చుకుంటారని వివరించారు. మొదటి రోజు గ్రామంలోని జన జీవనం ఎలా వుంది, వారి ఆర్థిక అవసరాలకు ఏ విధంగా పని చేస్తున్నారు అనే అంశం మీద సాగుతుందని తెలిపారు. ఇది జీవితంలో ఒక మంచి మార్పును తీసుకు వస్తుందని, తరగతిలోనివి, నిజజీవితంలోని తరాతమ్యను ఎలా చేదించుకోవాలో తిప్పుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మలీధు జగన్ కి నివాళులు అర్పించిన...మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం బల్లేపల్లి ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన కార్పొరేటర్ మలీధు జగన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి భగవంతుడు మనో ధైర్యన్ని ప్రసాదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆత్మా కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను సొసైటీ చైర్మన్ లెళ్ళ వెంకటరెడ్డి జిల్లా నాయుకులు పరికపల్లి శ్రీను గోసు మధు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఓం నమశ్శివాయ భక్తుల నామస్మరణ..బారులు తీరిన భక్తులు...



మొదటి కార్తీక సోమవారం పూజలు...

ఖమ్మం/వైరా నవంబర్ 4 (అక్షరంన్యూస్)

కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని సోమవారం రోజున పాత శివాలయంలో భక్తులు తాకిడి పెరిగింది దీంతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి . తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయంలో బారులు తీరారు బ్రహ్మశ్రీ వేదమూర్తులు కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో శివునికి అభిషేకం ఘనంగా నిర్వహించారు భక్తులకు కార్తీక సోమవారం విశిష్టత ను వివరించారు కార్తీకమాసంలో సోమవారాలు పరమ పవిత్రమైనదని శివకేశవులకు చాలా ప్రీతికరమైన రోజులని మానవులందరూ భక్తిశ్రద్ధలతో ఉండాల్సిన రోజులని అలాంటి రోజుల్లో తొలి సోమవారం కావడంతో భక్తులు ఆలయాలు దర్శించి పూజలు నిర్వహిస్తారని అన్నారు కార్తీక మాసం మొదటి సోమవారం నాడు మహన్యాస పూర్వ రుద్రాభిషేక పూజలు నిర్వహించారు భక్తులు ఈ మాసంలో దీపాలు వెలిగించి దేవతామూర్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటే సర్వ పాపాలు పోతాయి భక్తుల ప్రగాఢ నమ్మకం భక్తులు ఉదయాన్నే స్థానమాచరించి ఆలయం ముందు కార్తీకదీపం వెలిగించి దర్శనం చేసుకున్నారు సువర్చలా సమేత భక్తాంజనేయ స్వామి వారికి రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు స్వామి వారికి వెండి ఆభరణం చేయించి అర్చకులకు అందించారు భక్తులు శివుని దర్శించుకుని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బషీర్




రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్ : దీపావళి వేడుకులను పురస్కరించుకొని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గండిపేట్ మండల్ మైనార్టీ నాయకుడు బషీర్, కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ స్తంభాలకు గజిబిజిగా కేబుళ్ళు

**- పట్టించుకోవడంలో విఫలమవుతున్న అధికారులు**

**- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపాలిటీ సీనియర్ నాయకులు సంగం శ్రీకాంత్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలోని కాలనీలలో.. రహదారులకు ఇరువైపుల గల విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేస్తున్న కేబుల్ టీవీ, ఇంటర్‌నెట్, టెలిఫోన్ వైర్లు ప్రమాదకరంగా మారుతున్నాయని, విద్యుత్ స్తంభాలపై కేవలం 4 వరుసలతో మాత్రమే కరెంటు తీగలు ఉంటే.. ఆ స్తంభాలపై 20 నుంచి 30 వరుసలతో కూడిన కేబుల్ వైర్లు వేలాడుతూ కనిపిస్తున్నాయని మున్సిపాలిటీ బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు సంగం శ్రీకాంత్ మండిపడ్డారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంగా మారుతుండటంతో మునిసిపాలిటీ ప్రజలతో పాటు ఆయా ప్రాంతాల్లోని వ్యాపారులు, వాహన దారులు తరచూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తీగలు ఎక్కువ వరుసలు చుట్టడంతో ఆ బరువుతో కిందికి వేలడుతూ వాహనాలను తాకుతున్నాయన్నారు. వీటితో వాహన దారులు ప్రమాదాల భారీన పడుతున్నారన్నారు. కొన్ని చోట్ల పాదచారులకు కూడా తాకుతున్నాయన్నారు. గాలి దుమారానికి విద్యుత్ తీగలు తగిలినప్పుడు మెరుపులు వచ్చి అవి కేబుళ్ల మీద పడి.. మంటలు వస్తున్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రధాన రహదారుల మీదే జరుగుతుండటంతో వాహనదారులు, పాదచారులు నిత్యం భయాందోళనలకు గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపాలిటీ సిబ్బంది నిమ్మకు నిరెక్కినట్టు చూస్తూ ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిచో ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతామని హెచ్చరించారు.

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

**- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్ : భావిభారత ప్రధాని బరేలి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ముఖ్య సమావేశం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ముంగి జైపాల్ రెడ్డి, నరేందర్, అశోక్ యాదవ్ పాల్గొన్నారు. ఈ నెల 5 మంగళవారం తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు జరిగిన తర్వాత మొదటి సారిగా హైదరాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికేందుకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి దాదాపు 3 వేల మంది కార్యకర్తలతో డైరీఫాం చౌరస్తా నుంచి తరలివెళ్లినట్లు తెలిపారు. అక్కడి నుంచి బేగంపేట్ విమానాశ్రయంలో రాహుల్ గాంధీని సాదర స్వాగతం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ రామేశ్వరం నరసింహ, చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్

- **ఎక్కడిక్కడే మాజీ సర్పంచ్‌ల అరెస్ట్**
- **మద్దతుగా బిఆర్‌ఎస్ నేతల ఆందోళన**
- **హరీష్ రావు తదితరుల అరెస్ట్**
- **అరెస్ట్‌లను ఖండించిన కెటిఆర్ తదితరులు**



హైదరాబాద్,నవంబర్4(అక్షరం న్యూస్ :

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ తెలంగాణలో మాజీ సర్పంచులు పోరుబాట పట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు హైదరాబాద్ చేరుకుని ఓ హోటల్‌లో సమావేశమయ్యారు. అనంతరం హోటల్ బయటకు వచ్చిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఛలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన వారిని ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి వినతి పత్రం ఇవ్వనున్నామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు గుండి మధుసూదన్ రెడ్డి, రేపాక నాగయ్య, గుర్రాలదండి ఆంజనేయులు, దుంప ఆంజనేయులుతోపాటు పలువురు మాజీ సర్పంచులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ధరాకు మద్దుతగా వచ్చిన

మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేశారు పోలీసులు. మాజీ సర్పంచులకు మద్దతుగా తిరుమలగిరి పీఎస్ ముందు రోడ్డుపైన హరీశ్ రావుతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తోపాటు పలువురు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు వాళ్లను పీఎస్ కు తరలించారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఛలో హైదరాబాద్‌కు మాజీ సర్పంచ్ లు పిలుపునిచ్చారు. అయితే హైదరాబాద్ కు వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు పోలీసులు . జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ సర్పంచులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎంను కలిసేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. వారంతా అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టారన్నారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేనా?అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు.. సర్పంచులకు చెల్లించరా? అని నిలదీశారు. మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని.. బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన

డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు.ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించక పోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచ్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఏడాదిగా తిరుగుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం దారుణమని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచారని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం 4 గంటలకే వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించడం హేయమైన చర్య అన్నారు. అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు చేసిన పనులకే డబ్బులు ఇవ్వమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కోపమొచ్చిదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు మాజీ సర్పంచులంటే ఎందుకింత కోమని విమర్శించారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు కానీ, బడా కాట్రాక్టులకు కమిషన్ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్ రెడ్డిలకు ఇవ్వడానికి, రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రాజెక్ట్ చేపట్టడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బు ఉందని మండిపడ్డారు. పది నెలలుగా అడుగుతున్నా బిల్లులు చెల్లించకుండా సర్పంచ్‌లను ప్రభుత్వం వేధిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది, పారిశుద్ధ్యం పడకేసిందని విమర్శించారు. మాజీ సర్పంచ్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలన్నారు.

# మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం

**అరెస్ట్లు తీవ్రంగా ఖండించిన బండి సంజయ్**



హైదరాబాద్,నవంబర్4(అక్షరం న్యూస్ :

పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన చేపట్టిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో ఆందోళనలను అణదొక్కాలని చూడటం అవివేకమన్నారు. అరెస్ట్ చేసిన సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని

డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పుల పాలవడానికి కారకులు భారాస, కాంగ్రెస్ పార్టీలేనన్నారు. అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట తప్పిందని విమర్శించారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని విన్నవించినా చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూస్తారా? అని మండిపడ్డారు. కాంగ్రెస్, భారాస పార్టీలకు మాజీ సర్పంచ్ కుంటుంబాల ఉసురు తగులుతుందన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్‌కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్‌ఆర్‌ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలందిస్తామని, హిందూ ధర్మం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కనీసం ఐదుగురు విదేశీయులను భారత్‌లో పర్యటించేలా కృషి చేయాలని ఎన్నారైలకు ఆయన సూచించారు. దేశాభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

# రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ధాన్యం తరలింపుకు ఇబ్బందులు లేకుండా వాహనాలు సిద్ధం చేయాలి

### ధర్మారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -04 అక్షరం న్యూస్‌బీ**

కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండలం దొంగతుర్తి , ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు, మల్లాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర పై వేగవంతంగా కొనుగోలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ అధికారులు కోతల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, హార్వెస్టర్ల వినియోగంలో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే సంబంధిత మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని, ధాన్యం తరలింపులో ఎక్కడ వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల ,కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు




**పెద్దపల్లి రూరల్ నవంబర్ 4 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల లో రామగుండం సి.పి గారి ఆదేశాల మేరకు, విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్, హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఉపాధ్యాయురాలు విజయరాణి ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణం కావాలని కలెక్టర్‌కు వినతి



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 4 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామపంచాయతీ లో గల మేరపల్లి ఆమ్లెట్ గ్రామంలో చౌకదారుల దుకాణం కావాలని జిల్లా కలెక్టర్ పెద్దపల్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామపంచాయతీ లో గల ఆమ్లెట్ గ్రామమైన మేరపల్లిలో సుమారుగా 1500 జనాభా, 1000 ఓటర్స్ 300 పైచిలుకు రేషన్ కార్డులు కలవు కానీ మాకు మా పల్లెలో చౌకదారుల దుకాణం లేని కారణంగా , మేరపల్లె ప్రజలు వ్యవసాయ పనులు ఉన్న సమయాలలో బొంపల్లి గ్రామానికి పోయి రేషన్ బియ్యం తీసుకోవచడానికి ముసలి వాళ్లు , ఆడవాళ్లు, అంగవైకల్యం కలవారు ఇబ్బంది పడడం జరుగుతున్నది. కావున మా మేరపల్లికి స్వతగా చౌక ధరల దుకాణం మంజూరు చేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాడి సంతోష్, కొమ్మ కరుణాకర్,పంబాల చంద్రమౌళి, శేఖర్ పలువురు యువకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ల అరెస్టులను ఖండించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

### పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని సర్పంచుల నిరసన

### రాష్ట్రంలో ప్రజాపాలన కాదు కాంట్రాక్టర్ల సంక్షేమ పాలన కొనసాగుతుంది



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 04 అక్షరం న్యూస్**

పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని దాదాపు ఏడాది నుండి ప్రభుత్వాన్ని అడుగుతున్న పట్టించుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు తరలివచ్చిన మాజీ సర్పంచ్ లను అరెస్టు చేసి వారి గొంతు నొక్కే ప్రయత్నం చూస్తుందని ఇది అప్రజాస్వామికం అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు బిఆర్ఎస్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచుల్ని అరెస్ట్ చేసి సమస్యల్ని అణగదొక్కాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు ప్రజాపాలన ఇందిరమ్మ పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ పెండింగ్ బిల్లులు ఇవ్వాలని దాదాపు ఏడాది నుండి అడుగుతున్నా ఇవ్వకుండా మాజీ సర్పంచ్ లను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించడం అప్రజాస్వామికం అన్నారు సీఎం మంత్రులు రాష్ట్రంలో ఉన్న సమస్యల్ని పట్టించుకోకుండా గాలికి వదిలేసారన్నారు సర్పంచుల మీద రేవంత్ రెడ్డి సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తుందని ఇంకా 1300 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడేవరకు ప్రభుత్వం స్పందించదని ఇది ఒక దయలేని ప్రభుత్వంగా మాజీ మంత్రి పేర్కొన్నారు రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగడం లేదని కాంట్రాక్టర్ల సంక్షేమ పాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని పారిశుద్ధ్యం పడకేసిందని విమర్శించారు మాజీ సర్పంచ్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలన్నారు.

## మీసేవ సమస్యలపై చలో హైదరాబాద్‌కి తరలిన ఫెడరేషన్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 04 అక్షరం న్యూస్**

మీ సేవ సమస్యలపై ఆర్టీసీ భవన్ హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి పెద్దపల్లి మండల మీసేవ సంఘం నిర్వాహకులు హైదరాబాద్ సమావేశానికి సోమవారం రోజున బయలుదేరడం జరిగింది మీసేవ సమస్యలపై తరలిన ఫెడరేషన్ సంఘం సభ్యులు రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి నగునూరి శ్రీనివాస్ పెద్దపల్లి మండలం అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ కన్నం తిరుపతి నాగుల మల్లేశం బంక భూమేష్ కుమ్మరి అజయ్ సురేష్ ఖదీర్ రామకృష్ణ మోబిన్ యాంసాని నవీన్ సొల్లూరి రాజేందర్ మహేందర్ రాజు స్వామీ గన్నబోయిన సాగర్ సత్యనారాయణ తదితరులు హైదరాబాద్ కు బయల్దేరారు

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/నవంబర్ 4 (అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని పెగడపల్లి గ్రామానికి చెందిన గొంది సురేష్ వయస్సు 25 అనారోగ్యం తో ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 8 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## నేడే పెద్దపల్లి జిల్లా రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల ఎంపిక

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 05 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని వాణి సెకండ్ స్కూల్ సెంటినరీ%ఎ%కాలనీ బాలబాలికల రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నెట్ బాల్ అధ్యక్ష కార్యదర్శులు సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి. బుద్ధుల తిరుపతి యాదవ్ తెలిపారు. ఎంపికైన జిల్లా టీం 8 నుండి 10 తేదీ వరకు నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో పాల్గొన తం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వా స్కూల్ ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ , వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ తిరుపతి ఉపాధ్యాయులు శ్యామ్ తాజుద్దీన్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

### ...అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -04 అక్షరం న్యూస్**

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వరరావు సర్వే నెంబర్ 331 బి,సి లో ఉన్న సుమారు నాలుగు ఎకరాల వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నానని, మానేరు చెక్ డాం వల్ల తన పొలంలోకి నీళ్లు వస్తున్నాయని, తన భూమికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించి తగిన న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి నీటిపారుదల శాఖ ఈఈ రాస్తూ పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ జంగాలపల్లి చెందిన బర్ల లక్ష్మి తమ డివిజన్లో డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దపల్లి మున్సిపాలిటీ టీచర్ల కాలనీకి చెందిన ఈర్ల సంపత్ పెద్దపల్లి మార్కెట్ వెనక నూతనంగా నిర్మిస్తున్న మురికి కాలువకు ప్రధాన కాలువ కనెక్ట్ చేయకుండా నేరుగా తన ఇంటి ఎదురుగా వచ్చే విధంగా పనులు ప్రారంభించారని, దీనివల్ల రానున్న రోజుల్లో కాలనీలో మురికి నీరు వస్తుందని, ప్రధాన కాలువకు కలిసే విధంగా డ్రైనేజీ దేశ మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అదనప కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్ జీ వన్ సెక్రెటరీ దుర్గం

### శంకర్‌కు ఆత్మీయ సన్మానం



**జ్యోతి నగర్ నవంబర్ 4: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

యైటింక్లెయిన్ కాలనీకి చెందిన దుర్గం శంకర్ ఎస్సీ ఎస్టీ సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్జీ-వన్ సెక్రటరీగా ఎంపికైన సందర్భంగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు , సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో దుర్గం శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యా పిల్లలతో, సుఖ సంతోషాలతో పదికాలాలపాటు వర్ధిల్లుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఎస్సీ ఎస్టీ సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చిన సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. అనంతరం దుర్గం శంకర్ మాట్లాడుతూ తనను సత్కరించినందుకు తన శక్తి వంచన మేరకు సమస్య పరిష్కారంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్ ముదిమడుగుల సురేష్ చీమల ఆనంద్ రాపల్లి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లిలో మంత్రాల కలకలం



**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్(04) అక్షరం న్యూస్**

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో మంత్రాల కలకలం రేపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. గత కొన్ని రోజుల కిందట ఓ గ్రామస్తురాలు ఇంటిపై ఎవరో నిమ్మకాయలు బియ్యం పసుపు కుంకుమ వేసి మంత్రాలు చేశారని ఆరోపించారు. దీనిపై పోలీసులు కూడా వచ్చి ఎంక్వయిరీ చేసినట్టు తెలుస్తోంది. కానీ ఇప్పటివరకు అందులో ఉన్న వ్యక్తులు ఎవరనేది తెలియపరచలేదు. అంతేకాకుండా గ్రామస్తులు మంత్రాలు అనే భయంతో వణుకుతున్నారు. వెంటనే పోలీస్ పై అధికారులు స్పందించి మంత్రాలపై అవగాహన కల్పించి నిజ నిజాలు బయటపెట్టాలని గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి సీతారామ సేవా సమితి చేయూత..!

## 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు వితరణ



**జ్యోతి నగర్ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన గొడుగు శకుంతల కుమారుడు కుమార్ కుటుంబానికి సోమవారం సీతారామ సేవా సమితి సభ్యులు చేయూత అందించారు. గత కొద్దిరోజులుగా గొడుగు శకుంతల, ఆమె కుమారుడు కుమార్ ఇద్దరికీ కాలుకు ఇన్ఫెక్షన్ సోకి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎలాంటి పనులు చేసుకోకుండా ఇంటికే పరిమితం కావడంతో ఇల్లు గడవడం ఇబ్బందిగా మారింది. ఈ విషయం తెలుసుకున్న లిసీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళలి సేవా సమితి సభ్యులతో కలిసి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందించగా, బతుకమ్మ ఛానల్ రిపోర్టర్ కంది నాగరాజు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత, మెడగొని స్వప్న, గాదం సరిత లక్ష్మి, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్ష రాసే నిరుద్యోగులకు గ్రూప్స్ సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేసిన హరికృష్ణ



**జ్యోతి నగర్ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పబ్లికేషన్స్ అయినటువంటి విన్నర్స్ పబ్లికేషన్స్ ముద్రించిన గ్రూప్ పరీక్షల పుస్తకాలను నిరుద్యోగులకు పంపిణీ చేశారు. గ్రంథాలయాలను దేవాలయాలు గా భావించే ప్రసన్న హరికృష్ణ ఇచ్చినటువంటి మాట మేరకు సోమవారం గ్రూప్స్ కు సంబంధించిన బుక్స్ ఇవ్వడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా హరికృష్ణ చేస్తున్న ఉచిత పుస్తకాల పంపిణీ చాలా ఉన్నతమైన నిర్ణయమని పోటీపరిక్షధారులు తెలియజేశారు. స్వార్థం లేకుండా సమాజసేవ చేసే ప్రసన్న హరికృష్ణ కి మాత్రమే పెద్దలసభకు వెళ్ళే అర్హత ఉందని పోటీపరిక్షధారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ భారతీ విన్నర్స్ టీం సభ్యులు శ్రీధర్ గౌడ్ హరీష్ .లింగన్న యాదవ్ మదుగౌడ్ పాల్గొన్నారు. విన్నర్స్ టీం సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఆవశ్యకతను తెలియజేశారు. కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఇంకా ఎన్రోల్మెంట్ చేసుకొని వారు ఉంటే ఉచిత ఎన్రోల్మెంట్ నంబర్స్ లి9063429414లి లి9063300099లి కి కాల్ చేయగలరని తెలిపారు

# రోడ్లపై దాన్యం పోయావద్దు

## పోలీస్ కమిషనర్అనురాధ.



**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 03( అక్షరం న్యూస్)**

రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దని పోలీస్ కమిషనర్అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని తెలిపారు.రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుందని రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# చెల్లెమ్మ టీ స్టాల్ మంచిగా నడుస్తుందా...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ -మహిళలు వ్యాపార రంగంలో రాణించి మహిళా శక్తి బ్రాండ్ గా నిలవాలి... జిల్లా కలెక్టర్

## అతివలకు ఇందిర మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.. జిల్లా కలెక్టర్

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)**

మహిళలు ఆసక్తి ఉన్న రంగంలో అర్థికంగా రాణించాలని, ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ నిర్వాహకురాలను చెల్లెమ్మ చాయ్ సెంటర్ మంచిగా నడుస్తుందా, వ్యాపారం అనుకూలంగా ఉందా అని అప్యాయంగా అడిగారు. కలెక్టరేట్ బస్ స్టాప్ లోనే టీ స్టాల్ ఉందిగదా గిరాకి వస్తుందా అని ఆరాతీసారు. చెల్లెమ్మ టీ పెట్టమ్మ అంటూ కలెక్టర్ చాయ్ ని సేవించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్దికి సౌకర్యాలు కల్పించే అవసరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి ఇందిర మహిళా శక్తి పథకం కుటుంబానికి ఆర్థిక ప్రగతినిస్తుందని, మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. చేయూత ఇచ్చే భాద్యత మాది.. మీ తలరాతలు మార్చుకునే శక్తి మీదని కలెక్టర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యమని, ఇందుకోసం స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నమని తెలిపారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా అతివలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను కల్పిస్తున్నామని, గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ధి చేకూరే విధంగా కార్యాచరణను వివరించారు. సుదీర్ఘకాలంగా మహిళాభ్యున్నతికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి నిలదొక్కుకునే విధంగా చేయాలనేదే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అధికారులు తోడ్పాటు అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని స్వయం సహాయక గ్రూపుల సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించడం ద్వారా ఇంట్లో ఉండి ఏదైనా వ్యాపారం చేసుకోని స్వయం ఉపాధిని పొందవచ్చు అన్నారు. ఒంటరిగా వ్యాపారాలు చేయలేని మహిళలు గ్రూపులుగా కూడా వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని వారికి



చిన్నగా చేయూత ఇస్తే, ఇక వారు వెనక్కి తిరిగి చూసుకోకుండా అనుకున్నది సాధిస్తారని చెప్పారు.మహిళాలు ఆర్థికంగా ఎదిగి, మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ ఆకాక్షించారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ...



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, నవంబర్ 04(అక్షరంన్యూస్) :** పినపాక పరిధి లోని పిపిసీ జానంపేట,పిపిసీ గోపాలరావుపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వం రైతులకు వరికి సరి అయిన గిట్టుబాటు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడీవో తాతారావు మాట్లాడుతూ రైతులందరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారును ఆశ్రయించి మోసపోవద్దని అన్నారు. సన్న రకం ధాన్యానికి జీవో నెంబర్ 27 ప్రకారం 500 రూపాయల బోనస్ ఇవ్వబడును తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యనికి 2320 రూపాయలు, సాధారణ రకం 2300 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది అన్నారు. ముఖ్యంగా రైతులు గమనించాల్సిన విషయం ప్రతి ఒక్క రైతు కన్నును స్కానర్ చేసి మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సీతారాములు,ఏవో వెంకటేశ్వరరావు, సంఘ సీఈవో కొంపెల్లి సునీల్, పటేల్ కామేష్ ,సంఘ సిబ్బంది గొలుసుల వెంకటేశ్వర్లు,అలవాలా నాగరాజు,పేరం వెంకటేశ్వర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి....

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

## 18వ డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..

**ఖమ్మం /తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)**

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్ నగర్, నెంబర్-10 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 75 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్ధతి ప్రకారం, లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్ళాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. డ్రెయిన్ల పై షాపులు, ఆక్రమణలు చేపట్టవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమనలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని, మున్నేరు వరదల కు కారణం ఇదేనని అన్నారు. చేసే పని పది కాలాల పాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అన్నారు.ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారిన పడరని, ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ నగరపాలక సంస్థ కమీషనర్ డా. పి. శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొదుమూరు నరసింహాస్వామి మృతికి నివాళులు



**ఖమ్మం/ వైరా నవంబర్ 4 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ నివాసి కొదుమూరు నరసింహాస్వామి సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. మరణ సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణం, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు కొదుమూరు నరసింహాస్వామి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు మండల కార్యదర్శివర్గ సభ్యులు బొంతు సమత, మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, సీనియర్ నాయకులు మల్లెంపాటి ప్రసాదరావు, వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, మధు కళాశాల ప్రిన్సిపాల్ నక్కా రాంబాబు, శీలం వెంకటనారాయణ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, బంధువులు, స్నేహితులు తదితరులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను ఖమ్మం నేత్రనిదికి ధానం చేశారు.

# పక్కా ప్రణాళికతో ఇంటింటి సర్వే..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



## ఇంటింటి సర్వేలో ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వవద్దు.. జిల్లా కలెక్టర్

## ఇంటింటి సర్వే నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాప్రణాళికతో, ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 633304 కుటుంబాలున్నట్లు అంచనా ఉందన్నారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామన్నారు. 3654 ఇబి లుగా చేపట్టి, 3719 ఎన్యుమరేటర్లను, 314 మంది సూపర్వైజర్ల, 5 గురు నియోజకవర్గ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల నుండి గెజిటెడ్ అధికారులను సూపర్వైజర్లుగా, వివిధ శాఖల సిబ్బందిని ఎన్యుమరేటర్లలుగా నియమించామన్నారు. ఖమ్మం కు డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, పాలేరుకు అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సత్తుపల్లి కి కల్లూరు ఆర్డీవో రాజేందర్, మధిర నియోజకవర్గ బాధ్యులుగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు లను నియయించినట్లు ఆయన అన్నారు. ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ కి ఒక సర్వేయర్ ఉండాలన్నారు. సర్వేలో 75 పప్రశ్నలు ఉన్నట్లు, ఒక ఇంటి సర్వేకు 30 నిమిషాల సమయం, రోజుకు ఒక సర్వేయర్ 10 ఇండ్ల సర్వే చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 6,7,8 తేదీల్లో ఇండ్ల లిస్టింగ్ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఒక్కో సర్వేయర్ కు 150 ఇండ్లు కేటాయించామన్నారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, 15 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలని, వీరిని మండల స్టాటిస్టిక్ అధికారులు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఏ దశలో పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు ఎప్పటికప్పుడు సూపర్ చెక్ చేపడుతూ, పర్యవేక్షణ చేస్తూ, వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భార్య కళ్ళెదుటే భర్త మృతి

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 04(అక్షరం న్యూస్):**



భార్య కళ్ళెదుటే భర్త మృతి చెందిన విషాద ఘటన భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన కూన పోచయ్య (45) ముల్కనూర్ బస్టాండులో మృత్యువాత పడ్డాడు. గత మూడు రోజుల క్రితం భార్య రేణుక పండుగకు తల్లిగారింటికి వెళ్లగా, మద్యం తాగుతూ అప్పటినుండి బస్టాండ్ లోనే ఉంటున్నాడు. సోమవారం వచ్చిన అతని భార్య, ఇంటికి తీసుకువెళ్లేందుకు బస్టాండ్ వద్దకు వచ్చింది. నీళ్లు తాగించి నిమ్మరసం కోసం పక్కకు రాగానే గద్దెపై నుంచి కిందకు ఒరిగి మృతి చెందాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సి పి ఆర్ చేసిన ఫలితం లేకుండా పోయింది. మృతుడు స్థానిక కర్ర మిల్లులో రోజువారీ కూలీ పని చేస్తుంటాడు. అతనికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ పుడ పేరును ప్రతిపాదించాలి

## పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ కి పుడ సాధన సమితి సభ్యుల వినతి

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 04 అక్షరం న్యూస్**



అత్యవసరంగా పెద్దపల్లి పురపాలక సంఘం జనరల్ బాడి సమావేశాన్ని ఏర్పాటు చేసి పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పుడ పేరును ప్రతిపాదిస్తూ తీర్మానం చేయాలని సోమవారం రోజున పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డిని కలసి వినతి పత్రం సమర్పించారు పుడ సాధన సమితి సభ్యులు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే సభ్యులతో చర్చించి తీర్మానం ప్రవేశ పెడతాం అన్నారు పెద్దపల్లి పురపాలక సంఘం చైర్ పర్సన్ గా పెద్దపల్లి అభివృద్ధి కొరకు ముందువరుసలో ఉంటానని చెప్పారు తప్పకుండా వెంటనే మొదటగా సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారందరితో చర్చించి వెంటనే జనరల్ బాడి సమావేశాన్ని ఏర్పాటు చేసి తీర్మానాన్ని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాము అని పుడ సాధన సమితి కి సహాయ సహరాలందించి పెద్దపల్లి అస్థిత్వాన్ని కాపాడుతలో నా వంతు పాత్ర పోసిస్తానని సూచించారు. రెండు రోజుల్లో పెద్దపల్లి పట్టణ బంద్.. పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ప్రతినిధులతో పెద్దపల్లి పట్టణ బంద్ కు సహరించాలని కోరడం జరిగింది అందుకు వారు స్పందిస్తూ నేటి రాత్రికి సమావేశమై తేదీని ప్రకటిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో భుషణ వేణి రమేష్ గౌడ్ బొంకూరి సురేందర్ సన్ని కావేటి రాజగోపాల్ మంద భాస్కర్ రామగిరి చంద్రమౌళి పల్లె సదానందం జాహెద్ వుస్సెన్ కల్లెపల్లి రవి బొడ్డుపల్లి రామ్మూర్తి ఆలువాల రాజేందర్ బండ కరుణాకర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీమహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), నవంబరు 04:**

పరమ శివుడికి అత్యంత ప్రీతి పాత్రమైన కార్తీక మాసం మొదటి సోమవారం సం దర్భంగా మండల కేంద్రంలోని శ్రీమహాదేవస్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు, రుద్రాభిషేకాలతో ప్రత్యేక పూజలునిర్వహించారు..మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి, మహాదేవ స్వామి ఆశీస్సులను అందుకున్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్-రేణుక దంపతులతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, బెల్దే శ్రీనివాస్, బచ్చు చిరంజీవులు, గందె రవి తు మ్మనపల్లిసోమేశ్వర్- లావణ్య చింతకింది కృష్ణమూర్తి, హరికృష్ణ, కూరెళ్ల వేదకుమార్, కూరెళ్ల వినయ్ కుమార్, జ్యోతి, రమ, మంజుల, ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శరైతుల మండల కమిటీ అధ్యక్షులని ఏకగ్రీవంగా ఎన్నిక





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 4 (అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి గంగారం కొత్తగూడ మండలంలోని ఆదర్శ రైతు కమిటీ కొత్తగూడ మండలం అధ్యక్షుడిగా గుమ్మడి సమ్మయ్య ఎన్నికయ్యారు.గంగారం మండల అధ్యక్షుడు గా వజ్జ సారయ్య ను ఎంపిక చేశారు. గతంలో 49 మంది సభ్యులు ఉండగా ఇద్దరు గవర్నమెంట్ ఉద్యోగం రాగా వెళ్లిపోయారు. మరో ముగ్గురు చనిపోవడంతో 44 మందితో కమిటీ నీ ఎనుకున్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి నెలకు వెయ్యి రూపాయలు చొప్పున జీతభత్యాలు ఉండేవి బిఆర్ ఎస్ ప్రభుత్వం వీరిని అధికారం లోకి వచ్చాక ఇట్టి వ్యవస్థ ను రద్దు చేయడం తో ఆదర్శ రైతులు కోర్టును ఆశ్రయంచారు. పది సంవత్సరాల పోరాటం ఫలితంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి వీరిని మళ్ళీ విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు భవిష్యత్ లో మళ్ళీ ఈ వ్యవస్థ ను రద్దు చేయకుండా పక్కడబంధీగ జివో తీసుకురావాలని వారికీ కనీస వేతనం ఇవ్వాలని చర్చలో ప్రస్థావించినట్లు సమాచారం ఇట్టి వ్యవస్థ ను తీసుకొచ్చిన వైస్సార్ కు తీపి గుర్తుగా ఉండాలని అందుకే మళ్ళి ఈ వ్యవస్థ ను తీసుకుస్తున్నట్ల సమాచారం కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలనీ కోరారు

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఏకెవిఆర్ విద్యార్థి ఎంపిక



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 04(అక్షరం న్యూస్):**

త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని ఏ.కె.వి.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి మాడుగుల ఆదిత్య ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో సోమవారం అండర్ 17 విభాగంలో 100, 200 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. అండర్ 17 పోటీల్లో పాల్గొని 200 మీటర్ల పరుగు పందెం ను 24 సెకండ్లలో చేదించి మొదటి స్థానంలో నిలిచాడు. అదేవిధంగా 100 మీటర్ల పరుగు పందెంను 12 సెకండ్లలో చేదించి మూడో స్థానంలో నిలిచాడు. అండర్ 17 జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆదిత్య, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రస్థాయి కలోత్సవాల్లో పాల్గొన్న విశ్వ భారతి విద్యార్థి

**జ్యోతి నగర్ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




విశ్వ భారతి హై స్కూల్ లో నైన్త్ క్లాస్ చదువుతున్న శివ నాగరాజు పెద్దపెల్లి జిల్లాలో జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించి ఆదివారం హైదరాబాద్ లో జరిగిన కలోత్సవాల్లో ఇన్స్ట్రుమెంటేషన్ విభాగంలో పాల్గొని తన ప్రతిభను చూపి ప్రశంసా పత్రాన్ని సాధించారు. .ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఈ కలోత్సవాల్లో విశ్వ భారతీయ విద్యార్థులు రాష్ట్రస్థాయి వరకు వెళ్లడం చాలా ఆనందంగా ఉన్నదని పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ఉపాధ్యాయుని ఉపా ధ్యా యులు తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన వారికి జాతీయ స్థాయిలో వెళ్లేందుకు మరియు అక్కడ విజయాన్ని పొందాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో శ్రీ తాజ్ బాబు గారు విజేతలకు తగు సలహాలు సూచనలు ఇచ్చి ప్రోత్సహించారు.సాయంత్రం ముగింపు సమావేశంలో విజేతలందరికీ అడిషనల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రాజీవ్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం కమల్ సింగ్, జీహెచ్ఎం ప్రశాంత్ కుమార్పాల్గొన్నారు

# తండ్రిని పట్టించుకోని కొడుకు భూమి పట్టా రద్దు

## పట్టా పాస్ పుస్తకాన్ని అందించిన తహసిల్దార్ ప్రవీణ్ కుమార్



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 04(అక్షరం న్యూస్):**

తండ్రి పిర్యాదుతో కొడుకుకు చేసిన భూమి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ రెవెన్యూ అధికారులు రద్దు చేశారు. భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన మద్దెల రాజకొంరయ్య 4 ఎకరాల 12 గుంటల వ్యవసాయ భూమిని 2018లో కొడుకు రవి కి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసాడు. అతను తండ్రిని పట్టించుకోకపోవడంతో సీనియర్ సిటిజన్ యాక్ట్ కింద పిటిషన్ ఫైల్ చేశామని భీమదేవరపల్లి తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ తెలిపారు. విచారణ చేసి ఆర్డీఓకు పంపించగా గిఫ్ట్ రిజిస్ట్రేషన్ రద్దు చేసి, తిరిగి తండ్రి పేరిట పట్టా చేసినట్లు తెలిపారు. తండ్రి మద్దెల రాజ కొంరయ్య పేరా డిజిటల్ పాసు పుస్తకాన్ని తహసిల్దార్ సోమవారం ఆయనకు అందించారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ అమలుచేసి పట్టా రద్దు చేయడం హనుమకొండ జిల్లాలోనే మొదటిదని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి..





... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం /తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మరాజు ప్రేమలత, తాను మానసిక వికలాంగురాలినని, తల్లిదండ్రులు చనిపోయారని, చాలా బీదరికంలో ఉన్నట్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ నేలకొండపల్లికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం మాటూరిపేట గ్రామానికి చెందిన పానేం స్పందన, తాను బి.టెక్ చేసి, ఇంటి వద్ద ఖాళీగా ఉన్నట్లు, సత్తుపల్లి మైనారిటీ కళాశాల, హాస్టల్ నందు అవుట్ సోర్సింగ్ జాబ్స్ ఉన్నాయని నోటిఫికేషన్ వచ్చినట్లు, అందులో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన వెంకట సత్యనారాయణ, ఎన్ హెచ్-365 విస్తరణలో తనకు చెందిన సర్వే నెం. 571లో గల ఇంటి నెం. 5-12/1 కోల్పోయినట్లు, సగం మాత్రమే నష్టపరిహారం ఇచ్చారని, పరిశీలించి, మిగతా సగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.తల్లాడ మండలం, తల్లాడ గ్రామానికి చెందిన ఎస్. రమ్యశ్రీ, తనకు వికలాంగుల పింఛన్ మంజూరు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చేయూత డిపిఎం కు రాస్తూ పరిశీలించి, తగుచర్యలకై కలెక్టర్ సూచించారు.కూసుమంచి మండలం బోటిమీది తాండ గ్రామానికి చెందిన డి. రాజేశ్వరి, తనకు డిగ్రీ బిఎస్సి నర్సింగ్ సీటు ఇప్పించుటకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కల్లూరు మండలం రెవెన్యూ పంచాయితీ సంగారెడ్డి చెరువు ఆయకట్టు లో 1.08 ఎకరాల భూమిలో 0.5 ఎకరాల భూమిని ఇతరులు ఆక్రమించుకున్నట్లు, విచారించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసీల్దార్ కు రాస్తు చట్టప్రకారం తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మండల, గ్రామ పరిధి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.

ల ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్ష చేయాలని ఆయన అన్నారు. వచ్చే శుక్రవారం కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం, అందరూ ఉద్యోగులకు ఎథిక్స్ పై అవగాహన కల్పించి, ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీకి విద్యార్థి ఎంపిక

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -04(అక్షరం న్యూస్ )




ముస్తాబాద్ మండలం పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న గుగులోత్ సంపత్ ఈ నెల 4 వ తేదిన కరీంనగర్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జోనల్ స్థాయి అండర్ 17 లాంగ్ జంప్ విభాగం లో రెండవ స్థానం లో నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయినట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్యాంసుందర్ తెలిపారు.ఎంపిక అయిన విద్యార్థి నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకిషన్ రావు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కుమ్మరుల ఐక్యత చాటుదాం...

### కులగణనలో కుమ్మరి అని మాత్రమే రాద్దాం..

### జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)



ఖమ్మం : తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కులగణన కార్యక్రమంలో కుమ్మరులంతా పాల్గొని ఐక్యత చాటాలని శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎన్టీఆర్ మార్గ్ లోని వారి కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జరిగిన కుటుంబ సర్వేల్లో బీసీ, బీసీ బి, శాలివాహన ప్రజాపతి అని ఇలా ఒక్కొక్కరు ఒక్కోలాగా నమోదు చేయడం వల్లన తమ బలం ఇంత అని ఖచ్చితంగా చూపించలేకపోయమన్నారు. ప్రస్తుతం జరగనున్న కులగణనలో కుమ్మర కులస్తులం అని ఖచ్చితంగా పొందుపర్చి తమ బలం, ఐక్యత చాటుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి ఒక్క కుమ్మర కులస్తులు దీనిని గమనించి పాటించాలని కోరారు. దీని వల్ల భవిష్యత్తులో తమ కులానికి మరిన్ని ప్రయోజనాలు నమకూరుతాయని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు సిల్వర్ జనార్ధన్, చలిగంటి బిక్షమయ్య, చలగంటి శ్రీనివాస్, కోరంపల్లి శ్రీనివాస్, బుచ్చి రాములు, చంటి రాధాకృష్ణ, కొత్తపల్లి సర్వయ్య, గుమ్మడిదల వెంకటనారాయణ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీసు అధికారుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా

## మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్....



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మంలోని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం కార్యాలయంలో సోమవారం సంఘం సమావేశం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ ల ఆధ్వర్యంలో జరిగినది. సమావేశానికి వచ్చిన సభ్యులకు మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షా శిబిరము ఏర్పాటు చేసి సభ్యులకు కంటి పరీక్షలు నిర్వహించినారు. అనంతరం ఖమ్మం సైబర్ క్రైమ్ డిఎస్పి పివి ఫణిందర్ చే సైబర్ క్రైమ్, సమాచారం మరియు భద్రత గురించి సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్ డిఎస్పి మాట్లాడుతూ సమాజంలో అన్ని నేరాల కన్నా సైబర్ నేరాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని అవసరకాలములో 1930 కు డయల్ చేసి సహాయం పొందవచ్చునని ఎయిర్టెల్ సిమ్ కార్డు కంటే ఇతర నెట్వర్క్ కంపెనీల సిమ్ కార్డుల నుండి ఫోన్ చేస్తే సత్వర చర్యలు తీసుకోబడతాయని అప్రమత్తం చేశారు. విశ్రాంత పోలీసు అధికారులకు తమ కార్యాలయం నుండే జీవన్ ప్రమాణ్ పత్రాలను ( లైఫ్ సర్టిఫికెట్స్ ) ఆన్లైన్లో పంపే ప్రక్రియకు మాజీ ఎమ్మెల్యే లావుడియా రాము నాయక్ ప్రారంభోత్సవం చేశారు. సమావేశంలో విశ్రాంత ఎస్పై, మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ను గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత ఎస్పీ తాడూరి జనార్ధన్ ను గౌరవ సలహాదారుగా సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది వారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. సంఘం అభివృద్ధి కొరకు మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ 1 లక్ష రూపాయలు, విశ్రాంత సీఐ కే వెంకటేశ్వర్లు 9500 మరియు విశ్రాంత ఏఎస్ఐ కే. సోమేశ్వరరావు 6000 ల రూపాయలను నగదుగా సంఘం అభివృద్ధి కొరకు విరాళంగా ఇచ్చారు.సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎంతో ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడినారు. కార్యక్రమంలో విశ్రాంత అదనపు ఎస్పి ఎస్వీ ప్రతాపరెడ్డి, విశ్రాంత డిఎస్పి కే నర్సయ్య, కోశాధికారి కర్నాటి సోమయ్య, రంగారావు ఖాసీమ్,హరి సింగ్, రామకృష్ణ సైబర్ క్రైమ్ ఎస్ఐ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.. రుద్ర వెంకటనారాయణ, అడ్వకేట్ మరియు ప్రధాన కార్యదర్శి విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఖమ్మం.

## మండల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి.....

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### పాలేరు అసెంబ్లీ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణ పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..

### వెటర్నరి డాక్టర్లు ప్రతి గ్రామానికి వెళ్ళి పశువులకు వైద్యం అందించాలి..

### డిసెంబర్ చివరి లోపు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల..గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక..

### తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం /తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)



మండలంలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంప్ కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఈసందర్భంగా గ్రామాల వారీగా ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు జారీచేశారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,లి వరదల వల్ల నష్టపోయిన కాల్వల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైనంపల్లి గ్రామంలోని పాఠశాల వద్ద సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరగా, జనవరి మాసంలో మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ క్రింద పాలేరు అసెంబ్లీ పరిధిలో సెంటీమీటర్ కూడా వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. డబుల్ రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా ఎక్కడైనా ఇళ్లు పోతుంటే ఇందిరమ్మ ఇళ్ల క్రింద మంజూరు చేస్తామని, అవసరమైతే ఇంటి పట్టాలు కూడా మరోచోట అందిస్తామని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు సహకరించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు చెల్లింపులు సైతం మార్చి నాటికి పూర్తి చేస్తామని అన్నారు.పాలేరు అసెంబ్లీలోని నీటి వనరులలో పూర్తి స్థాయిలో చేప పిల్లలను విడుదల కార్యక్రమం వారాంతం నాటికి పూర్తి కావాలని అన్నారు. వెటర్నరి డాక్టర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతి వారం కనీసం 3 సార్లు పర్యటించాలని అన్నారు. గీత కార్మికులకు అవసరమైన మేర కాటమయ్య రక్షణ కవచ కిట్లను పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఎం. వెంకటాయ పాలెంలో రైతులు డిడి లు చెల్లించారని వెంటనే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.రైతులకు వరద సహాయం అందించేందుకు ఎకరానికి 600 రూపాయల లంచం ఇవ్వాలని కొంత మంది అధికారులు అడిగిన్నట్లు సమాచారం అందిందని, దీనిపై సమగ్రంగా విచారించి నివేదిక సమర్పించాలని మంత్రి ఆర్డీఓను ఆదేశించారు. ఇందులో పాల్గొన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. డిసెంబర్ చివరి నాటికి రైతు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జనవరి నెల నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తామని, దీని ద్వారానే రేషన్, రుణమాఫీ, రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు ఉంటుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మాత్రమే పంపిణీ చేయాలని, గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ఉంటుందని అన్నారు. ఒక అనర్హుడికి ఇచ్చినా ప్రభుత్వ లక్ష్యం నిర్వీర్యం అవుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేయాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలో పేదలు ఉంటే పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సంపన్నులు, రాజకీయ ప్రభావితం చేసే వారు కబ్జా చేసి ఉంటే వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు.తహసీల్దార్లు, ఎంపీడీఓలు ప్రతివారం కనీసం రెండు సార్లు ప్రతి గ్రామానికి వెళ్ళాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. అవసరమున్న చోట విద్యుత్ పోల్స్ ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయాలని, లూజ్ వైర్లను సరి చేయాలనీ, గ్రామ కార్యదర్శులు, హెల్త్ సెక్రటరీ లు తాము పనిచేస్తున్న గ్రామంలోనే స్థానికంగా అందుబాటులో ఉండాలని, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి భవనాల నిర్మాణానికి గాను చర్యలు తీసుకోవాలని, ఉన్న అంగన్వాడి భవనాల్లో చేయాల్సిన మైనర్ మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని, అలాగే గ్రామ పంచాయతీల్లో టాయిలెట్ ల నిర్మాణం చేపట్టాలని, మండలంలోని ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ఏర్పాట్లు చేసి పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించాలని, క్రీడా ప్రాంగణాలు పరిశుభ్రంగా, ఉపయోగకరంగా ఉండేందుకు గాను గ్రామంలోని యువకులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణాల నిర్వహణ పర్యవేక్షణ పకడ్బందీగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అటవీ,పర్యావరణ మంత్రి, ప్రభుత్వ కార్యదర్శి అటవీ శాఖ కి మంత్రి తుమ్మల లేఖ..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

ఎల్ డబ్ల్యు ఈ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి అటవీ అనుమతులు ఇవ్వండిరోడ్ల నిర్మాణంతో మారుమూల ప్రాంతాల అభివృద్ధి ప్రకృతి ఆధారిత పర్యాటకానికి దోహదం పెండింగ్ పనులకు తక్షణమే అనుమతులు ఇవ్వండి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మంజూరైన రోడ్ల నిర్మాణానికి అటవీ అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు లేఖ రాశారు. ఈ మేరకు ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ మంజూరు చేసిన ఎల్ డబ్ల్యూ ఈ (తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి) రోడ్ల నిర్మాణం పనులకు సంబంధించి వివరాలను లేఖలో పొందుపరిచారు. పెండింగ్ రోడ్ల పనులకు సంబంధించి ఆయా ప్రాంతాలలో అటవీ అనుమతులు మంజూరు చేస్తే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మారుమూల ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వాన్ని పట్టుబట్టి ఈ నిధులు తీసుకొచ్చామని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అభివృద్ధికి అనువాలుగా నిలిచే రోడ్లతోనే జీవనగమనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా ఎల్ డబ్ల్యూ ఈ పథకంలో భాగంగా 2018లో ఫేజ్ 1,2 క్రింద , 2022లో పేస్ 3 కింద రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధుల కింద నిర్మాణం చేపట్టిన రోడ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కొన్ని పనులు అటవీ అనుమతులు రాక పెండింగ్లో ఉన్నాయని తక్షణమే వాటిపై దృష్టి సాధించాలని కోరారు. అభివృద్ధిని కాంక్షించే మీరు శరవేగంగా క్లియరెన్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ రోడ్ల నిర్మాణంతో మారుమూల ప్రాంతాలలో రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని వివరించారు. దీనికి తోడు మారుమూల ప్రాంతాలలో అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. రోడ్ల నిర్మాణం తోనే ప్రగతి బాటపడుతుందన్నారు. నిర్మాణం వలన అత్యవసర పరిస్థితుల్లో సైతం ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. దీనికి తోడు ప్రకృతి సోయగాల మధ్య ప్రకృతి ఆధారిత వినోదాన్ని ప్రోత్సహించేందుకు సులభతరం అవుతుందన్నారు. ప్రధానంగా రహదారుల నిర్మాణంతో సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు పర్యాటకాన్ని ప్రకృతిని ఆస్వాదించేందుకు పెద్ద ఎత్తున ఈ ప్రాంతానికి తరలివస్తారని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయంతో పాటు అభివృద్ధి ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులకు అనేక అవకాశాలు మెరుగుపడతాయని రోడ్ల నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు యుద్ధ ప్రాతిపదికన ఇవ్వాలని కోరారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో 68 రోడ్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. వీటిలో 28 రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని 18 రోడ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయని చెప్పారు. ఆరు రోడ్లు రిజెక్ట్ అయ్యాయన్నారు. ఇంకా 8 రోడ్లకు అటవీ శాఖ అనుమతి రావాల్సి ఉందని తెలిపారు. భద్రాద్రి అభివృద్ధికి రోడ్ల ప్రాముఖ్యత ఎంతో ఉందని తక్షణమే రోడ్ల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల అటవీ పర్యావరణ శాఖ మంత్రి సురేఖను కోరారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్ హేమమైన చర్య

**మాజీ సర్పంచులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన నాయకులు**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -04(అక్షరం న్యూస్ )

గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులు, హేయమైన చర్య అని నాయకులు అన్నారు సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల సర్పంచ్ లను అరెస్ట్ ను తీవ్రంగా ఖండించారు. వారికీ మండల బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహా రెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెవుల మల్లేశం , బైతి నవీన్,బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి గౌడ్ పర్శరాములు గౌడ్, సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వమే కొనసాగుతోంది- పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని చూస్తుంది ప్రభుత్వం అన్నారు రాష్ట్రంలోని సమస్యలు గాలికి వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు ఊరేగుతున్నారనీ శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు.ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం 4 గంటలకే మాజీ సర్పంచ్ లను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లలో బందించడం హేయమైన చర్య అన్నారు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా అంతరాయం కలుగుతుందని తల్లాడ విద్యుత్ శాఖ మండల అధికారి రాయల ప్రసాద్ విలేకరులకు తెలిపారు.

మంగళవారం తల్లాడ టౌన్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు.ల్లాడ, నారాయణపురం , మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని సబ్ స్టేషన్ పరిధిలోని వినియోదారులు సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

## రంగబంజర్, వెంగన్నపేట గ్రామాల్లోధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన గంగదేవి పాడు సొసైటీ ఛైర్మన్ తూము వీరభద్రం రావు



ఖమ్మం /తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రంగబంజర్, వెంగన్నపేట గ్రామాల్లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగే వరి కొనుగోలు కేంద్రాన్ని గంగదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రం రావు ప్రారంభించారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, గణేష్ ల రవి, కొమ్మినేని ప్రభాకర్ రావు, పగడాల లచ్చిరెడ్డి, దేవరపల్లి శ్రీను, మళ్ళీదు కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు అనుమోలు బుద్ధిసాగర్, తొండపు వీరాంజనేయులు, వాల్య, శ్రీదేవి, వెంకట్ రెడ్డి, వెంకటరత్నం, సీఈవో రాజేష్, ఏఈఓ లు త్రివేణి, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు



పట్టించుకోవడంలో విఫలమవుతున్న అధికారులు

ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గుంతలమయమైన రోడ్లతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా అధికారులకు చీమకుట్టినట్లు అయినా లేకపోవడం బాధకరమని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గా నగర్ నుంచి ఆరాంఘర్ కు వెళ్లే రైల్వే ట్రాక్ బ్రిడ్జి కింద గతంలో వర్షాలు పడి రోడ్డు పూర్తిగా గుంతలు పడిందన్నారు. వాహనదారులు రైల్వే బ్రిడ్జి క్రింద నుంచి పోవాలంటే నానా ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. వాహనదారులు బాబుల్ రెడ్డి నగర్ నుంచి ఆరాంఘర్ చౌరస్తాకు వెళ్లే వరకు ప్రతి రోజు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయన్నారు. ఓ పక్క ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ఇబ్బందులు పడితే మరో పక్క ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గుంతలు పడ్డ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు.

# గల్లీకో బెల్టు షాపులు జోరుగా మందు విక్రయాలు !

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 04(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలో నాలుగు మద్యం షాపులు అధికారికంగా ఉండగా మద్యం దుకాణాల్లో కాకుండా బయట ఎక్కడపడితే అక్కడ విక్రయించరాదని ఆదేశాలు ఉన్నాయి అయినా నిర్వహకులు నిబంధనలు పాటించడం లేదని పలు విమర్శలు ఉన్నాయి దీంతో మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతుంది మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి గ్రామాల్లో బెల్ట్ షాపులు చిచ్చు పెడుతుంది ఊరు ఊర బెల్ట్ షాపులు అందుబాటులో ఉండడంతో పొద్దంతా కష్టపడి పనిచేసి సంపాదించిన కూలీ డబ్బులు బెల్టు షాపులకు పెట్టాల్సి వస్తుందని బెల్ట్ షాపులు గ్రామంలో పుట్టగొడుగుల వెలిశాయి దీంతో సామాన్యులు పొద్దంతా పనిచేసే డబ్బులతో మద్యం తాగుతూ సంసారాలను పాడు చేసుకుంటున్నారు అని పలు విమర్శలు ఉన్నాయి సంపాదన సంపాదించిన సొమ్మును మద్యానికి . దారపోస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు మద్యానికి ఖర్చు చేస్తుండడంతో వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి మద్యానికి బానిసలైన కొందరు ఏ పని చేయకుండా ఉదయాన్నే వివిధ ప్రాంతాల్లో బెల్ట్ షాపులకు చేరుకొని ఖాతాలు పెట్టి అప్పుల పాలవుతున్నారు మద్యం షాపుల దందా మూడు బాటిల్ ఆరుకాసులుగా తయారైంది అధికారుల కనుసైగల్లోనే ఈ తంతు కొనసాగుతుందని ఎక్సైంజ్ అధికారులు పోలీసులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు మండలం పరిధిలో భారీగా బెల్ట్ షాపు దుకాణాలు కొనసాగుతున్నాయి అధికారులు మామూళ్ల మత్తులో జరుగుతున్నారని పలు విమర్శలు వస్తున్నాయి ప్రతినెల ముడుపులు అందడంతో వారు బెల్ట్ షాపుల దుకాణాలపై దృష్టి సాధించడం లేదని స్పష్టమవుతుందని పలువురు విమర్శిస్తున్నారు మద్యం



షాపులో ప్రతినెల 30 కోట్లు మద్యం అమ్మకాలు సాగుతున్నాయి వైన్స్ సంబంధించిన సమయం ఉదయం 10 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అమ్మకాలు చేపట్టాలని నిబంధనలు విధించారు దీంతో ప్రజారోగ్యానికి చిల్లు పడుతుంది బెల్ట్ షాపుల్లో ప్రతి క్వార్టర్ కు 10 రూపాయలు ఒక్కొక్క బీరు కు 30 రూపాయలు ఫుల్ బాటిల్ మీద అదనంగా 50 రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపణలు వెలివెత్తుతున్నాయి గ్రామములో చీఫ్ లిక్కర్ విక్రయాల బాగా పెరిగాయి వాటిలో కూడా కల్తీ మద్యం కలుపుతూ ప్రజల ప్రాణాల మీదకు చేస్తున్నారని పలువురు ఆగిపోతున్నారు

### పేరుకే కిరాణం అమ్మేది మాత్రం మద్యం

కిరాణా దుకాణం నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు కొన్ని గ్రామాలలో తెల్లవారే వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు దాంతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసుల కు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇంకా గ్రామంలో లోపలికి వెళ్తే కిరాణం దుకాణంలో సొంత ఇళ్లలో పెద్దపెద్ద ఫ్రిజ్లు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారని మద్యం మత్తులో అక్కడే ఇండ్ల మధ్యలో గొడవలు పడుతూ ప్రాణాలు కూడా కొట్టుకున్న సంఘటనలు ఉన్నాయని అర్ధరాత్రి వరకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో కిరాణం దుకాణంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ జనాల దగ్గర బాగానే డబ్బులు సంపాదిస్తున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి కొన్ని గ్రామాల్లో మహారాష్ట్ర నుంచి కల్తీ మద్యం తెప్పించి అమ్ముతూ జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపణ లు ఉన్నాయి !

ఇంచుమించు ప్రతి గ్రామంలో మద్యం దుకాణాలు వెలసి ఊరంతా ఏరులై పారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు అధికారులు మాత్రం మామూళ్లకు మత్తులో జోగుతున్నారని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి గ్రామాలలో ఎన్ని బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని పూర్తి సమాచారం ఎక్సైజ్ అధికారుల వద్ద ఉన్న ఇప్పటివరకు ఏ బెల్ట్ షాప్ పై దాడులు చేసి న దాఖలాలు లేవని బెల్ట్ షాపుల నిర్వహకుల దగ్గర మామూలు తీసుకోవడంతో చూసి చూడనట్లు వివరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల పరిధిలో వెలుస్తున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు

# ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలి

- **ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలి...**
- **సంస్థ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలి...**
- **2017 వేతన బకాయిలు చెల్లించాలి,2021 వేతన సవరణ వెంటనే అమలు చేయాలి...**
- **ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి...**
- **ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,వి ఎస్ రావు లు డిమాండ్.**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

ఆర్టీసీలో యూనియన్ల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని,ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని, ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించి,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల ప్రణాళికలోని హామీలను అమలు చేయాలని,తక్షణమే ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్ డబ్ల్యూ ఎఫ్) రాష్ట్ర,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,వి ఎస్ రావు లు డిమాండ్ చేశారు.

సోమవారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్ వి రామయ్య స్మారక భవనంలో పగిళ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) డిపో కమిటీ సమావేశంలో వీరాంజనేయులు,వి ఎస్ రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కార్మికులు ఎదుర్కొంటున్న పని పరిస్థితులు,సమస్యలను సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా వీరాంజనేయులు, వి ఎస్ రావు లు ప్రసంగిస్తూ, గడచిన ఐదు సంవత్సరాల కాలంలో కార్మికోద్యమాలపై ఆంక్షలు పెట్టి కార్మిక వర్గంపై విపరీతమైన పని భారం పెంచారని,కార్మిక సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన వెల్ఫేర్ బోర్డు సభ్యులు కార్మిక సమస్యలు పరిష్కరించిన దాఖలాలే లేవన్నారు.యాజమాన్యం యిస్టానుసారంగా క్రూ లింకులు,బస్సు లింకులు మార్చివేశారని,కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పని గంటలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఆర్టీసీ కార్మికులకు బకాయి ఉన్న రెండు వేతన సవరణలను అమలు చేస్తామని,ఆర్టీసీలో యూనియన్ల కార్యకలాపాలను అనుమతిస్తామని,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని ప్రయోజనాలు ఆర్టీసీ కార్మికులకూ వర్తింప చేస్తామని చేసిన ఎన్నికల వాగ్దానం ఒక్క పిఆర్సీ అమలు మినహా నీటిమూటగానే మిగిలిందన్నారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు చేయవలసిన ఆర్టీసీలోని కార్మిక సంఘాలు రెండు మూడు జేఏసి లుగా ఏర్పడి విలీనమే అన్ని సమస్యలకు పరిష్కారంగా మాట్లాడటం పట్ల ఆర్టీసీ కార్మిక వర్గం గమనించాలన్నారు. ఆర్టీసీలో అన్ని కార్మిక సమస్యలకు విలీనం ఒకటే పరిష్కారం కాదని,విలీనం కంటే ముందు ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు అన్నీ పరిష్కారం కావాలని,విలీనం తర్వాత ఉత్పన్నమయ్యే సమస్యలకు కూడా పరిష్కారాలు ఆలోచించాలని, ఏ సమస్యలూ లేకుండా ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కావడమే ఆర్టీసీ కార్మికులకు ప్రయోజనకరమని అందువల్ల కార్మికుల ప్రయోజనమే ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానమని ప్రకటించారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరణ జరగాలని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ అమలు కావాలన్నారు. ప్రజాతంత్ర హక్కులు లేకుండా జరిగే విలీనం కార్మికులకు మరిన్ని సమస్యలు తెచ్చిపెడుతుందన్నారు. ప్రభుత్వం యాజమాన్యం ఏకపక్షంగా 2017 వేతన సవరణ చేశారని,ఏడు సంవత్సరాల కు సంబంధించిన అరియర్స్ ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని చెప్పడం కార్మికులకు తీరని అన్యాయమని పేర్కొన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కంటే ముందు ఉన్న సమస్యలు పరిష్కరించాలని, విలీన ప్రక్రియలో కార్మిక సంఘాలకూ భాగస్వామ్యం కల్పించాలని,ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని జరిగే ఆందోళనలో ఆర్టీసీ కార్మిక వర్గం మొత్తం ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

నలభైఏండ్ల ఆర్టీసీ కార్మికోద్యమం ..

ఎం ఎన్ రెడ్డి అనుభవాలు పుస్తకావిష్కరణ...

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక నాయకులు కామ్రేడ్ మన్నెం నర్సిరెడ్డి 40 ఏళ్ల ఉద్యమం ఉద్యోగం అనుభవాలతో రాసిన పోరాట అనుభవాల పుస్తకాన్ని ఈ సందర్భంగా వీ ఎష్ ఎస్ రావు, వీరాంజనేయులు ఆవిష్కరించారు.ఎస్ బ్ల్యు ఎఫ్ కార్యకర్తలందరూ ఈ పుస్తకాన్ని చదవాలని, గతకాలపు అనుభవాలను తీసుకొని ముందుకు వెళ్లాలని వీరాంజనేయులు వి ఎస్ రావు సూచించారు.డిపోల పర్యటనలో భాగంగా ఖమ్మం డిపోకు విచ్చేసిన వీరాంజనేయులు వీ ఎస్ రావు లను ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించారు. పగిళ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు అయిన ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు రీజియన్ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు బాణాల రాంబాబు,పిట్టల సుధాకర్ రీజియన్ నాయకులు తోకల బాబు,జె.నాగేశ్వరరావు డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య కమిటీ నాయకులు గడ్డం అయోధ్య,రాజనాల నాగమల్లేశ్వరరావు,గణాచారి వేణు,బి.శంకర్,సీనియర్ నాయకులు గుండు మాధవరావు,మిరియాల వెంకటేశ్వర్లు,తోటకూర శ్రీనివాసరావు,ఆకుతోట శ్రీనివాసరావు,జంగా వెంకటేశ్వర్లు, పి.సత్యనారాయణ, ఆర్.ఎస్.రావు, ఆర్.ఇ.ఎన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ ఒకటో వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

**- కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డులో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. సోమవారం వార్డు పరిధిలోని సుబ్రమణ్యం కాలనీలో రూ.18.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. మంచినీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా పనులను చేపడుతున్నామని వివరించారు. సాధ్యమైనంత త్వరగా ప్రారంభించిన పనులను సైతం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రమేష్ మంద, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, ఉపాధ్యక్షుడు కొండల్ రావు, సంయుక్త కార్యదర్శి పద్మారెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ బిల్లపాటి, ఫణికుమార్, బి.కిశోర్, ఎ.మురళి, రాజేష్ ఖన్నా, వై.సురేందర్, ఎ.అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పినందుకే పోరాటం

**పూర్తి వేతనాలు చెల్లించకపోతే సమ్మె కు సిద్ధమే.**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/4 నవంబర్/ అక్షరం న్యూస్ :మినీ టీచర్ నుంచి మెయిన్ టీచర్లుగా అప్ గ్రేడ్ అయి ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్ల విషయంలో పూర్తి జీతాలు అమలు చేయకుండా ప్రభుత్వం మాట తప్పినందువలన పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోతే సమ్మె చేయటానికి కూడా అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు సిద్ధమేనని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రమోషన్ పొందిన అంగన్వాడి టీచర్లకు పూర్తి వేతనాలు చెల్లించాలని హెల్పర్ పోస్ట్ లను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ ,హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి మాట్లాడారు. సమస్యను పరిష్కారం చేయకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు అబద్దాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి దృష్టికి, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు సమస్యను తీసుకెళ్లిన వారికి చీమకుట్టినట్టైనా లేదని పేర్కొన్నారు.66 ఆర్థిక శాఖలో అప్డేట్ కాలేదని సమాధానం చెబుతున్న అధికారులు ఆర్థిక శాఖ ఏమైనా ఆకాశంలో ఉందా? లేక పక్క దేశంలో ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సచివాలయంలోనే ఆర్థిక శాఖ ఉందని అదే సచివాలయంలో ముఖ్యమంత్రి ,ఆర్థిక మంత్రి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉంటున్నారని తాముండే చోట ఉన్న ఆర్థిక శాఖ తోటి సంప్రదించి సమస్యను పరిష్కారం చేయటానికి పది నెలలు సమయం ఎందుకు పడుతుందో మంత్రి సమాధానం చెప్పాలని సిఐటియు డిమాండ్ చేసింది. అబద్ధాలను, కుంటి సాకులను వెతుకుతూ 10 నెలలుగా అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు .ఇప్పటికైనా మోసకారి మాటలు కట్టిపెట్టి అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతాలు చెల్లించాలని హెల్పర్లను నియమించాలని డిమాండ్ చేశారు .లేకపోతే సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు .ఒకవైపు కేంద్రంలోని బిజె.పి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ అదే బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో ఐసిడిఎస్ ను బలహీన పరచాలని, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని రాష్ట్రప్రభుత్వం కుట్రలు చేస్తుందని సిఐటియు విమర్శించింది. ఐసిడిఎస్ బలహీనపరచటంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే రకమైన వైఖరిని అనుసరిస్తున్నాయని సిఐటియు పేర్కొన్నది. కేంద్రం ఐసిడిఎస్ కు బడ్జెట్ కోత పెడుతుంటే రాష్ట్ర ప్రభుత్వము గాని ,రాష్ట్రంలోని ఎంపీలు గాని ఎందుకు నోరు మెదక్టం లేదని ప్రశ్నించారు.7 ఐసిడిఎస్ కు నష్టం కలిగించే విధంగా ఎటువంటి విధివిధానాలు రూపొందించకుండానే క్రచ్ సెంటర్ల ఏర్పాటు ప్రస్తుతం పని చేస్తున్న టీచర్లు హెల్పర్లను భయాందోళన గురిచేస్తుందని సిఐటియు పేర్కొన్నది. పది నెలల కాలంలో ఐసిడిఎస్ లో నెలకొన్న ఏ ఒక్క సమస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేకపోయిందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన రీతిలో స్పందించకపోతే తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. హెల్పర్లు లేని అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు గంటల పాటు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలతో కూడిన వింత పత్రాన్ని అందజేశారు. సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాస్తానని పేర్కొన్నారు. కాళీ పోస్టులు భర్తీ చేయాలని అందుకు అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. హెల్పర్లు లేకుండా బిఎల్ఓ డ్యూటీ కేటాయించబడిన అంగన్వాడీ టీచర్ల జాబితా ను మండలాల వారీగా అందజేస్తే సంబంధిత మండ లాల తాహాశీల్ దార్ తో మాట్లాడి వారికి బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు .ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయ శీల జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవేణి, సూరమ్మ, జిల్లా కమిటీ సభ్యులు భాను, సావిత్రి ,లక్ష్మీ దుర్గ ,చంద్రకళ రమణ ,జ్యోతి ఇతరులు పాల్గొన్నారు.

# బెల్ట్ క్లీనింగ్, సేల్ పీకింగ్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పనికి తగ్గ వేతనాలు చెల్లించాలి

- **ఈ పోరాటం ఆరంభం మాత్రమే.**
- **ఏడు గంటల పాటు ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా. మండు ఎండలో సహితం కొనసాగిన ధర్నాలి**
- **అక్కడే భోజనాలు చేసిన కార్మికులు.**

**సానుకూలంగా పరిశీలిస్తామన్న అధికారులు.**

**బి.మధు. (సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 4 నవంబర్ /అక్షరం న్యూస్: సింగరేణి వ్యాప్తంగా వివిధ సిహెచ్ పి, లు ఓ. సి లలో కన్వేయర్ బెల్ట్ పై పని చేస్తున్న బెల్టు క్లీనింగ్ సేల్ పీకింగ్ కాంట్రాక్టు కార్మికుల కు వారి పనికి తగిన విధంగా సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని, టన్నల్ మరియు 30 అడుగుల ఎత్తులో పని చేస్తున్న వారికి చట్ట ప్రకారం 20 శాతం అదనపు వేతనం చెల్లించాలని, రక్షణ పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా కదిలి వచ్చిన బెల్ట్ క్లీనింగ్ సేల్ పీకింగ్ కాంటాక్ట్ కార్మికులు ఉదయం 9 .30 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మిట్ట మధ్యాహ్నం మండే ఎండలో సహితం కార్మికులు ధర్నాని కొనసాగించారు. కార్మికులు తెచ్చుకున్న భోజనాలని ప్రధాన కార్యాలయం ముందే ధర్నా వద్దనే తిన్నారు.

ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ. కదులుతున్న బెల్టుపై దుమ్ములో , ధూళిలో నిత్యం ప్రమాదాల మధ్య పనిచేస్తున్న కార్మికులకు అన్ స్కిల్డ్ వేతనాలు చెల్లిస్తూ కాంట్రాక్టు కార్మికులను శ్రమ దోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా రావలసిన టన్నల్ అలవెన్స్, హైట్ అలవెన్స్ ను కూడా ప్రభుత్వ రంగ సంస్థఐన సింగరేణి చెల్లించకపోవడం అన్యాయమని అన్నారు. అనేక సంవత్సరాలుగా సమస్య పరిష్కారం కోసం వింత పత్రాలు ఇస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం సరిగా స్పందించడం లేదని, గత 18 రోజుల సమ్మె సందర్భంగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి కూడా ఈ రెండు సంవత్సరాల కాలంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అత్యంత కష్టతరమైన పనిని అత్యంత నైపుణ్యంతో శిక్షణ పొంది పనిచేస్తున్న వారికి ప నైపుణ్యం లేని కార్మికులకు ఇచ్చే వేతనాలు చెల్లించటం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. సెల్ పీ కింగ్ కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో సింగరేణి యాజమాన్యం ద్వంద విధానాన్ని అవలంబిస్తున్నదని అన్నారు. సివిల్ డిపార్ట్మెంట్ ద్వారా పిలిస్తే సెమిస్కిల్డ్ వేతనం చెల్లిస్తున్నారని, అదే టెండర్ ను పర్చేస్ డిపార్ట్మెంట్ ద్వారా పిలిస్తే అన్ స్కిల్డ్ వేతనాన్ని చెల్లిస్తున్నారని ఇలా సేల్ పీకింగ్, వ బెల్ట్ క్లీనింగ్ టెండర్ల విషయంలో అధికారుల మధ్య, విభాగాల మధ్య సమన్వయం లేక పొంతన లేనివిధంగా అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. టెండర్లలో బెల్టుని నిలుపుదల చేసి పనిచేయించాలని ఉంటుందని కాని ఆచరణలో కదులుతున్న బెల్టు పైనే కాంటాక్ట్ కార్మికులను పనిచేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సింగరేణి ఏజీఎం పర్సనల్ అజయ్ , మరియు సివిల్ డి జిఎం సతీష్ గార్లకు వినతి పత్రం ఇచ్చి సమస్యలపై చర్చించారు. వదీనిపై స్పందించిన అధికారులు సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని , డైరెక్టర్ (పా) మరియు జిఎం పర్సనల్ , సివిల్ జిఎంలు అందుబాటులోకి వచ్చిన తర్వాత కార్మికుల ప్రతినిధలతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈధర్నాకు బెల్ట్ క్లీనింగ్ %ఽ% సేల్ పీకింగ్ కాంటాక్ట్ కార్మికుల సమన్వయ కమిటి నాయకులు మహేందర్, సదానందం , రమేష్ , నాగరాజు, సతీష్, సమ్మన్న తదితరులు నాయకత్వం వహించారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు , రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. బ్రహ్మాచారి, కార్యదర్శి డి. వీరన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు ఈ కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించి తమ సహకారాన్ని అందించారు.

# కన్న కూతురిపై కన్నేసి పెళ్లి చేసుకుంటానన్న కామాంధుడు

## పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), నవంబరు 04:

కన్న కూతురిపై కన్నేసి పెళ్లి చేసుకుంటానని ఒత్తిడి చేయడంతో ఓ కన్నతల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది రఘునాథపల్లి మండలంలో ని బానాజీపేట గ్రామానికి చెందిన ఓ మహిళ జిల్లాలోని యశ్వం తపూర్ కు చెందిన రాజేందర్ అనే వ్యక్తితో ప్రేమ పేరుతో సహ జీవనం చేస్తుంది. అయితే రాజేందర్ కు అంతకుముందే వెరోకరితో వివాహమైంది. దీంతో సదరు మహిళను హైదరాబాద్ లో ఉంచిసహ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఇద్దరు కూతుళ్లకు జన్మనిచ్చారు.అయితే రాజేందర్ తో సహ జీవనం చేస్తున్న మహిళకు జన్మించిన 8వ తరగతి చదువుతున్న పెద్ద కూతురిపై రాజేందర్ కన్నేశాడు. కొన్ని రోజులుగా సదరు మహిళకు జన్మించిన పెద్ద కూతుర్ని పెళ్లి చేసుకుంటానని రాజేందర్ బెదిరిస్తు వేదింపులకు గురి చేస్తుండడంతో తట్టుకోలేక అక్టోబరు 28న రఘునాధపల్లి పోలీస్ స్టేషన్ లో రాజేందర్ పై ఫిర్యాదు చేసింది గతంలో కూడా హైదరాబాద్ లోని సనత్ న గర్ పోలీస్ స్టేషన్ లో రాజేందర్ పై ఇదే విషయంలో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు పేర్కొంది. ఈ విషయంపై ఎస్ఐ దూదిమెట్ల నరేష్ ను వివరణ కోరగా, మహిళ ఫిర్యాదు మేరకు రాజేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మెదక్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్ మెంచు నగేష్



మెదక్ బ్యూరో, నవంబర్04(అక్షరం న్యూస్):

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అదనపు కలెక్టర్ రా బదిలీలలో భాగంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) మెంచు నగేష్ సోమవారం రోజున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మనలను పొందేలా పాలన అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదనపు కలెక్టర్ కు సూచించారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్...



59 దరఖాస్తులు స్వీకరణ

మెదక్ అదనపు కలెక్టర్ నగేష్లి

మెదక్ బ్యూరో, నవంబర్ 04(అక్షరం న్యూస్):

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా.... ప్రజావాణి (గ్రీవెన్స్) నిలుస్తుందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేస్తున్నారన్నారు. ఇదే రకంగా ....గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు.. ప్రతీ వారం వచ్చే వినతులను ... ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ సమస్యల పైన ఎవరిని సంప్రదించాలి... ఏ చట్టం ప్రకారం తమకు న్యాయం జరుగుతుందో తెలియని ప్రజలకి...ప్రతీ నెల చివరి వారం జరిగే సివిల్ రైట్స్ డే కార్యక్రమం లో వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించి... క్షేత్ర స్థాయిలో వారి సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 59 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరణి- 20 రుణమాఫీ -03, డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి-10, ఇతర సమస్యలు - 26 దరఖాస్తులు ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మొక్కజొన్న ఏజెంట్లు చెప్పే మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు...



మండల వ్యవసాయ శాఖ అధికారి మంజుఖాన్

సోమవారం గ్రామంలో మొక్కజొన్న రైతులకు అవగాహన ...

ఖమ్మం/ వైరా నవంబర్ 4 (అక్షరంన్యూస్)

గ్రామంలోని మొక్కజొన్న ఏజెంట్ల చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు మండల వైరా వ్యవసాయ శాఖ అధికారి ఏ.మంజుఖాన్ తెలిపారు. వైరా మండల పరిధిలోని సోమవారం గ్రామంలో యాసంగిలో సాగు చేస్తున్న విత్తిన మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ .. మొక్కజొన్న వేసిన రైతులు వేయాలనుకున్న రైతులు విత్తన కంపెనీల నుండి గ్యారెంటీ బాండ్ తీసుకోవాలని, మొక్కజొన్న వెయ్యాలనుకున్న రైతులు గ్రామంలోని ఏజెంట్లు చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దని, రైతులు విత్తనాలు కొన్నట్లయితే వారి దగ్గర నుండి గ్యారెంటీ బాండ్ తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు మంజుఖాన్ వివరించారు. మండలంలోని సీటు మొక్కజొన్న వేసే రైతులు అక్టోబర్ మొదటి నుండి నవంబర్ 15 రోజుల వరకు మొక్కజొన్న వేసుకోవచ్చని రైతులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజేష్, రైతులు శ్రీనివాసరావు, హరినాథ్, కృష్ణమూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలి..

## మెరుగు ఆంజగౌడ్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -04(అక్షరం న్యూస్ )

రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే చేపట్టాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మెరుగు ఆంజగౌడ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు లో జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతుల పక్షాన సోమవారం నామపూర్ గ్రామంలో స్థానిక కార్యదర్శి కి వినతి పత్రం అందచేసారు . ఈ సందర్భంగా ఆంజగౌడ్ మాట్లాడుతూ ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తుండగా మరోవైపు ఇప్పటి వరకు కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలే ప్రారంభించని పరిస్థితి దాపురించిందని అన్నారు.అదేవిధంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు కొనుగోలు ప్రక్రియ మొదలు పెట్టకపోవడం రైతులను ఇబ్బందుల గురిచేస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం గద్దనెక్కకముందు రైతులకు 500 బోనస్ తో వడ్లు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు సన్న రకానికి మాత్రమే ఇస్తామనడం సరికాదన్నారు. అసలే శీతాకాలం దాంట్లో తేమశాతాన్ని సాకు చూపిస్తూ రైతులకు కొర్రెలు పెట్టడం సరికాదని, అన్ని రకాల వడ్లను ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# అక్షరం న్యూస్ కథనానికి స్పందించిన... తల్లాడఅధికారులు







## నేటి నుండి రానున్న ప్రజా మూత్రశాలలు...

ఖమ్మం /తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

తల్లాడలో అందుబాటులోకి రాని మరుగుదొడ్లు..

అనే కథనం లను గత మూడు నెలలుగా అక్షరం దినపత్రికలో ప్రచురిస్తున్న కథనానికి స్పందించిన

తల్లాడ మండల అధికారులు... తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సముదాయాలలో గల ప్రజా మూత్రశాలలు మంగళవారం నుండి వినియోగంలోకి రానున్నాయని ఎంపీడీవో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలియజేశారు..ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ ప నుల నిమిత్తము గ్రామాల నుండి వస్తున్న ప్రజల సౌకర్యార్థం ఈ ప్రజా మూత్రశాలను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ మూత్రశాలలు నిర్మాణం కొరకు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ మాజీ విడిసి చైర్మన్ పొట్టేటి జనార్దన్ రెడ్డి నేతృత్వంలో గ్రామ పంచాయితీ నిధుల సహకారంతో నిర్మాణం చేపట్టామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ విడిసి చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సౌకర్యార్థం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నా వంతు సహకారం పెద్దలు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ సహకారంతో చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్ర మౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఈఓ కృష్ణారావు,మాజీ ఎంపీటీసీ ధగ్గుల రఘుపతి రెడ్డి,తల్లాడ గ్రామపంచాయతీ మాజీ వీడిసి చైర్మన్ పొట్టేటి జనార్దన్ రెడ్డి,పంచాయితీ అధికారులు బీమపాక వెంకటేశ్వరరావు,మండల పరిషత్ కార్యాలయ సబార్డినేట్స్ వీరయ్య,రవి, స్థానికులు రాజు,నరేష్ నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు...

## ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి కలెక్టర్ : జితేష్ వి పాటిల్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.04/ అక్షరం కలెక్టరేట్ న్యూస్‌బీ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

ఓటు హక్కును అర్హత గల ఉపాధ్యాయులు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్

ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులందరూ ఈనెల 6వ తారీకు లోపు ఓటుకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఉపాధ్యాయులు ఫార్మ్- 19 నింపాలని సూచించారు. ttps://ceotserms2.telangana.gov.in/mlc/form19.aspx% ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోదలచిన ఉపాధ్యాయులు ఈ వెబ్సైట్ ద్వారా అప్లై చేసుకోవచ్చు .ఈ ఓటు హక్కును అర్హత గల ఉపాధ్యాయులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

## 4 వ వార్డులో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం



– కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో చేపట్టే అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని కౌన్సిలర్ యాలాల లావణ్య నరేష్ స్పష్టం చేశారు. వార్డులో ఇప్పటికే కోట్ల రూపాయల పనులను చేపట్టి అభివృద్ధి చేపడుతున్నామని వివరించారు. సోమవారం 14 వ వార్డు శివపురి కాలనీలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లైన్ పనులను కౌన్సిలర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డులో కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులను నిర్వహించామని తెలిపారు. అన్ని పనులను నాణ్యత ప్రమాణాలతో చేపడుతూ ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. పనుల్లో నాణ్యత పై అనుమానం వస్తే తన దృష్టికి తీసుకురావాలని అధికారులతో మాట్లాడి నాణ్యతకు పెద్దపీట వేయిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దేవేందర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

**చట్టం ముందు అందరూ సమానులే**

**మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాలి.**

**జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్**

**గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.**



నాగర్ కర్నూల్ / తెలకపల్లి/నవంబర్ 4(అక్షరం న్యూస్)

భారత రాజ్యాంగం ప్రకారం 14వ నిబంధన చట్టం ముందు అందరూ సమానులే అని ప్రతి ఒక్కరూ గ్రామాలలో నేటికి కొనసాగుతున్న మూఢనమ్మకాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పి రామేశ్వర్ అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో న్యాయ సలహాలు సైబర్ క్రైమ్ అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్టాన్ని అతిక్రమించరాదని సూచించారు. కొంతమంది యువకులు ఈ మధ్యకాలంలో కొన్ని మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఇబ్బందులకు గురి అవుతున్నారని వాటి వల్ల సమాజంలో అశాంతి ఏర్పడి కుటుంబాలలో సమాజంలో గౌరవం తగ్గి శిక్షలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యువత ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విపరీతమైన మూఢనమ్మకాల వల్ల కుటుంబాలలో క్షణిక కావేశాలలో తప్పుడు నిర్ణయాల వల్ల కుటుంబాలలో ఇబ్బందులు జరుగుతున్నాయని ఇటీవల జరుగుతున్న కొన్ని నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు అడిగిన సమస్యలను వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కనకయ్య , స్థానిక ఎస్సై బి నరేష్, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్వేను అప్రమత్తంగా నిర్వహించాలి- బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 04/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి పని చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అధికారులకు సూచించారు. సోమవారం సర్వే కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని షాదాన్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఇప్పటివరకు శిక్షణ పొందని ఎన్యుమరేటర్లుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. శిక్షణలో పొందుపరిచిన అంశాలపైనే సర్వే కొనసాగుతుందని, అందరూ సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, మేనేజర్ ఈ.మంజులత, టీపీఎస్ జీ. వాని, ఆర్ఐకే శివకుమార్, టీఎంసీ ఎస్.శ్రీలత, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో లంబాడి మిత్రులు. గోర్ బోలి భాషను నమోదు చేయించుకోవాలి....



లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్.దశరద్ నాయక్

ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రంగం బంజర్. గ్రామంలోని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్.దశరద్ నాయక్ నివాసంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

బంజారా మిత్రులారా....లంబాడి/గోర్ బంజారా ప్రజలఅందరికీ నమస్కారంమీ అందరికీ ముఖ్య గమనిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల జనాభా గణనకాల్లో భాగంగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. అప్లికేషన్ ఫామ్ లో సీరియల్ నెంబర్ 10 లో మాతృభాష ఏది అనే ప్రశ్న ఉంది, సిరియల్ నెంబర్ 10 అందులో 4 ప నబర్ లంబాడి (గోర్ బోలి) భాష మాట్లాడే ప్రతి ఒక లంబాడి బిడ్డ మాతృభాష ఏది అని అడిగితే గోర్ బొలి అని నమోదు చేయించుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క లంబాడి సోదరునికి కోరుతున్నారు. రాబోయే రోజుల్లో లంబాడి మాతృభాష అయిన గోర్ బోలి భాష ని భారత రాజ్యాంగంలోని 8%ష్ట్ర% షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేసే ఆలోచనలో ఉన్నాము.. కాబట్టి ప్రతి ఒక్కరు షెడ్యూల్ ట్రైబ్ ఎస్ టి(లంబాడా) అని తెలిపారు. అదేవిధంగా మీ మాతృభాష ఏది అని అడిగినప్పుడు తెలుగు అని రాసుకున్నాం అదే మనం చేసిన పొరపాటు కాబట్టి మనము మా మాతృభాష గోర్ బోలి అని వారు లంబడి సోదరులను కోరారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటిలకు జీడి హన్సిని వివిసి విద్యార్థిని హన్సినిని అభినందించిన.. మంత్రి పొంగులేటి



ఖమ్మం /తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు వివిసి విద్యార్థిని జీడి హన్సిని ఎంపికైంది. విద్యార్థిని జీడీ హన్సిని, వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ సోమవారం రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... హన్సిని జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. జాతీయ స్థాయి పోటీలలో కూడా బాగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారు అక్టోబర్ నెల 28, 29, 30 తేదిలలో పెద్దపల్లి జిల్లా రామగుండంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటిలలో ఖమ్మం జిల్లా టీమ్ ప్రథమస్థానంలో విజయం సాధించింది. ఈ పోటిలలో అత్యంత ప్రతిభ కనబర్చిన వివిసి స్కూల్ విద్యార్థిని జీడి హన్సినీని "స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా" వారు ఈ నెల 6నుండి 11వ తేదిలలో రాయ్ బరేలి (ఉత్తర ప్రదేశ్)లో నిర్వహించే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికచేశారు. హన్సిని ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ వద్ద శిక్షణ పొంది జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనందున కోచ్ అక్బర్ అలీని, హన్సీనిని మంత్రి పొంగులేటి అభినందించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ, స్కూల్ ప్రిన్సిపాల్ హన్సినిని అభినందించి జాతీయ స్థాయిలో కూడా బాగా రాణించాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

## తప్పుడు పత్రాలతో సహకార సీఈవో గా శ్రీనివాసరావు

ధాన్యం కొనుగోలు కమీషన్ 12 లక్షలు స్వాహా..?

గ్రీవిన్స్ లో పిర్యాదు చేసిన బాధితులు..

వెంటనే విచారణకు ఆదేశించిన కలెక్టర్..



ఖమ్మం /తల్లాడ నవంబర్ 4( అక్షరంన్యూస్)

తప్పుడు పత్రాలతో కల్లూరు సహకార సంఘం సీఈవో గా బీరవల్లి శ్రీనివాసరావు జాయిన్ అయి ధాన్యం కొనుగోలు కమీషన్ 12 లక్షలు స్వాహా చేశాడని కల్లూరు మండలం పుల్లయ్య బంజర కు చెందిన తోట ప్రవీణ్ సోమవారం గ్రీవిన్స్ లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా తోట ప్రవీణ్ మాట్లాడుతూ... తాను ఎల్.ఎస్.సి.ఎస్ కల్లూరు నందు ఫిబ్రవరి 2, 2019 నుండి జనవరి 5, 2024 వరకు డైలీ వేజ్ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించానన్నారు. కల్లూరు సహకార సంఘంలో ప్రస్తుతం సీఈవో గా బీరవల్లి శ్రీనివాసరావు ఏప్రిల్ 6 2006 నా స్టాఫ్ అసిస్టెంట్ గా జాయిన్ అయ్యానని తెలిపాడని ఆరోపించారు. 2022 సీఈవో రిటైర్మెంట్ కావడం వలన సంఘ పాలకవర్గం తీర్మానం మేరకు సీఈఓ గా ఎన్నుకోబడినానని బీరెల్లి శ్రీనివాసరావు తెలియజేశాడని తెలిపారు. కానీ బీరవల్లి శ్రీనివాసరావు సబ్ స్టాఫ్ గా ఉద్యోగంలో జాయిన్ అయ్యాడని గత నాలుగు సంవత్సరాల నుండి ప్యాడి కమిషన్ రూపంలో వచ్చిన సొమ్మును మాకు ఇవ్వకుండా ఇచ్చినట్లు చూపించి ఉద్దేశపూర్వకంగానే పాలకవర్గాన్ని కూడా మోసం చేశాడని ఆరోపించారు. కమిషన్ గురించి అడిగినప్పుడు సమాధానం దాటవేస్తూ బెదిరింపులకు గురి చేశాడని, మీ దిక్కున్న కాడ చెప్పుకో పొమ్మని మానసికంగా వేధించడం వల్లనే విధులనుండి వైదొలిగానని తెలిపారు. ధాన్యం కొనుగోలులో వచ్చిన కమిషన్ 12 లక్షల రూపాయలను బీరవల్లి శ్రీనివాసరావు స్వహా చేసేసాడని ఆరోపించారు. ఏప్రిల్ 6, 2006న క్లర్కుగా జాయిన్ అయ్యానని శ్రీనివాసరావు లిఖితపూర్వకంగా రాసిచ్చాడని తెలిపారు. ఇట్టి విషయమై పలు దిన పత్రికలలో ప్రచురితమైందన్నారు. 2021లో మమ్ములను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన జీవో 44 ను కూడా అమలుపరచకుండా మాకు తీవ్ర అన్యాయం చేశాడని ఆరోపించారు. బీరవల్లి శ్రీనివాసరావు ఉద్దేశపూర్వకంగానే ఫోర్జరీ చేసి, సర్వీస్ రికార్డును ట్యాంపరింగ్ చేసి, ఉద్యోగం చేయకుండా బెదిరింపులకు గురిచేసి మాకు రావలసిన దాన్యం కొనుగోలు కమిషన్ 12 లక్షలు స్వాహా చేసిన విషయమై పూర్తిస్థాయి విచారణ జరిపి సదరు శ్రీనివాసరావుపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలన్నారు. కేవలం శ్రీనివాసరావు ద్వారానే నష్టపోయిన తోట ప్రవీణ్, నల్లగట్ల రాజేష్ లకు కోల్పోయిన ఉద్యోగాన్ని కల్పించి, ధాన్యం కొనుగోలు కమిషన్ ఇప్పించాలని కలెక్టర్ ను వేడుకున్నారు. ఇట్టి విషయమై కలెక్టర్ వెంటనే విచారణ చేయాలని డిసిఓ ను ఆదేశించారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోకుట్టు మిషన్ వితరణ..




ఖమ్మం/ వైరా నవంబర్ 4( అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొల్లా రాంబాబు కూతురు కొల్లా సాయి శరణ్య పుట్టినరోజు సందర్భంగా వైరా సాయిబాబా మందిరంలో నిరుపేద మహిళల కట్టముడి నాగరాజా కు కుట్టు మిషన్ అందించారు అనంతరం జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా రెండు సంవత్సరాల కాలంలో దాదాపు నిరుపేద మహిళలకు 500 పైగా కుట్టు మిషన్లు అందించామని వారి జీవనోపాధికి తోడ్పడ్డామని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు మాత్రమే అందించామని ఉపేంద్ర తెలిపారు.

క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ వైస్ ప్రెసిడెంట్ కొల్లా రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు వనమ విశ్వేశ్వరరావు డాక్టరు పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు కట్ల సురేష్ మిట్టపల్లి సత్యం బాబు చెరుకూరు శ్రీనివాసరావు ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య ప్రముఖులు వనమా వేణుగోపాలరావు చారు గుండ్ల లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కేయు అథ్లెటిక్స్ లో ప్రతిభ చాటిన ప్రియదర్శిని విద్యార్థులు



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.04/ అక్షరం న్యూస్‌బీ ఈ నెల 2, 3 తేదీల్లో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన కాకతీయ యూనిర్సిటీ అథ్లెటిక్స్ పోటీలో తమ విద్యార్థులు పలు విభాగాల్లో రెండు బంగారు , ఒక రజత పతాకాన్ని సాధించినట్లు ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. బి.కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ 500 మీటర్ల , 1500 మీటర్ల పరుగు పందెం , రెండు విభాగాల్లో బంగారు పతకం సాదించగా, బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ ప్రేమ్ కుమార్ 10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా తెలిపారు. ఈ సందర్భముగా సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పి.డి కాశిమల్ల రమేష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రావిటీ కెనాల్లో పూడికతీత పనులు ప్రారంభం




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 04: ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి చీటకోడూరు రిజర్వాయర్ కు వెళ్లే గ్రావిటీ కెనాల్లో మండలంలోని ఖిలాషాపూర్ వద్ద పూడికతీత పనులను సోమవారం ప్రారంభించారు. గత కొద్ది సంవత్సరాల నుండి గ్రావిటీ కెనాల్లో మట్టి, ప్లాస్టిక్ తదితర వస్తువులు కూరుకపోవడంతో నీరు సక్రమంగా పోకపోవడం వల్ల పలు ఇబ్బందులు ఎదురయ్యాయి. పూడిక కూరుకపోవడం వల్ల నీరు సక్రమంగా పోలేక కొద్ది రోజుల క్రితం కాలువకు గండి పడింది. దీంతో ప్రజలు ఇరిగేషన్ అధికారులకు పిర్యాదు చేయగా, కాలువ పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి చీటకోడూరు రిజర్వాయర్ వరకు గల గ్రావిటీ కెనాల్లో పూడితతీత పనులు చేపట్టారు

## ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం




మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం వల్ల నష్టపోయిన ఆటో కార్మికులు

ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటారు వాహన చట్టాన్ని రద్దు చేయాలి

ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి రావాలి ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు: కంచర్ల జమలయ్య

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.04/ అక్షరం న్యూస్ : ఎన్నికల సమయంలో, ఆ తర్వాత ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఆరోపించారు. ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్కులో చేపట్టనున్న మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతో జిల్లా వ్యాప్త ప్రచారం ముగుంచుకున్న అనంతరం స్థానికి ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. ఆటో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం పథకం వల్ల మరింత కష్టాలఊబిలోకి నెట్టివేయాబడ్డారని, దీన్ని అధిగమించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. . కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటారు వాహన చట్టాన్ని రద్దు చేయాలనీ థర్డ్ పార్టీ ఇన్సురంచె ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిస్కారంకోసం 5న హైద్రాబాదులో మహా ధర్నా చేపడుతున్నామని, ఆటో కార్మికులు సంఘాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో నాయకులు బత్తుల సత్యనారాయణ, అబ్బులు, ఎస్ డి పాషా, ఆరేల్లి కృష్ణ, దేశి, చింటూ, గోవర్ధన్, కన్ను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు...

- మొదటి విడతలో ఇచ్చేందుకు నిర్ణయం...
- రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే అర్హులు..
- పంచాయతీ కార్యదర్శులు స్థానికంగానే నివాసం ఉండాలి..
- పనిలో నిర్లక్ష్యం వహించే వారిపై వేటు వేయండి..
- తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సమీక్ష..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

కూసుమంచి : రేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్లు, బహు పేదోళ్లు ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సోమవారం సమావేశమైయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్ధాక్షణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని.. అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

## పత్తి కొనుగోలు మర్చిపోయారా?




రైతు సంఘం జిల్లా కార్యదర్శి.బొంతు రాంబాబు

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 ( అక్షరంన్యూస్)

వారం రోజుల క్రితం ప్రత్తి కొనుగోళ్లు ప్రారంభం చేసి అట్టహాసంగా పత్రిక ప్రకటనలు ప్రచారం నిర్వహించుకుని నేటి వరకు ఒక్క రైతు నుండి కూడా ప్రత్తి కొనుగోలు చేయకపోవడం ఏమిటని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ప్రతి కొనుగోళ్లకు కావాల్సిన ఏర్పాట్లు కొనుగోలు చేయాల్సిన బయ్యర్లు ఎవరు ఇంతవరకు సిద్ధంగా లేరు అని ఈరోజు మండలంలోని పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు నష్టపోయిన రైతుల దిగుబడి తగ్గిపోయింది అరకొర పండిన పంటలను తక్కువ రేట్లకే దళారీలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. ప్రతి మద్దతు ధర 15 వేల రూపాయలు ఉంటే రైతుకు గిట్టుబాటు అవుతుంది కానీ ప్రభుత్వం 7521/? క్వింటాలకు ప్రకటించింది కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. ప్రభుత్వం నూతన విధానాలను ప్రకటించి తేమ శాతాన్ని షరతులు విధించి రైతులకు ఇబ్బందులు కలిగించడం సరైనది కాదు అని ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోళ్లకు కావాల్సిన ఏర్పాట్లను అధికారులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు పాపినేని రామ నరసయ్య శీలం నరసింహారావు పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/ నవంబర్-4/ అక్షరం న్యూస్/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, లక్ష్మీపురం గ్రామాల్లో వ్యవసాయ మార్కెట్లో సీసీఐ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే పత్తిని ఎక్కువగా పండించే మండలం బూర్గంపాడు మండలం అని ఎక్కువ దిగుబడి కూడా బూర్గంపాడు మండలంలోనే సేకరిస్తున్నారని సీసీఐ కేంద్రాన్ని అందరి సమక్షంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని రైతు సోదరులకు 2024-25 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన మద్దతు ధర కింటాకు 7581 రూపాయి కేటాయించడం జరిగిందని ఆ మద్దతు ధర పొందాలంటే సిసిఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా రైతులను ఎవరిని కూడా ఇబ్బంది పెట్టకుండా, రైతులు సంతోషంగా పండించినటువంటి పత్తిని సిసిఐ కేంద్రం వారు ఒప్పుకునే విధంగా వెసులుపాటు ఉండాలని,రైతుల పక్ష,విపేక్షత చూపొద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణా రెడ్డి, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి,మైనార్టీ జిల్లా చైర్మన్ మొహ్మద్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ,లక్మిపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ రామారావు, కాటం వెంకట్రామరెడ్డి, బెజ్జం వెంకటేశ్వర రెడ్డి,కణితి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ..

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేత..
- రాబోయే నాలుగు సంవత్సరాలలో
- 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యం..
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం : అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో సోమవారం పర్యటించి ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియా మాట్లాడుతూ.... గడిచిన 10 సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదవాడికి ఇళ్ల అంశం ఎన్నికల సమయంలో మాత్రమే ఊహాజనిత చిత్రాలు మీడియాలో చూపిస్తూ కాలం గడిపిందని, మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని ప్రజలు ప్రజా ప్రభుత్వం ఎన్నుకొని 11 నెలలు కావస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ పది జిల్లాల పరిధిలో 19 లక్షల 56 వేల ఇళ్లను వైఎస్ఆర్ చేతుల మీదుగా పేదలకు కట్టి ఇవ్వడం జరిగిందని, అదే విధంగా నేడు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి గ్రామంలో బహు పేదవారికి గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని నాలుగు దశలలో పునాది వేసినప్పుడు లక్ష రూపాయలు , లెంటల్ లెవెల్ లో లక్షా 25 వేల రూపాయలు, స్లాబ్ దగ్గర ఒక లక్షా 75 వేలు, గృహప్రవేశం సమయానికి మరో లక్ష రూపాయలు లబ్ధిదారులకు నేరుగా అందించడం జరుగుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల ఉంటుందని, నవంబర్ నెలాఖరు నాటికి అర్హుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. నవంబర్ 20 తరువాత గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని, అదే విధంగా గతంలో ప్రారంభించి పూర్తి కాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కరెంటు, త్రాగునీరు, వంటి మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, డిఇ మాధవి దేవి, ఏఇ కుమారస్వామి, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609